ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, నవంబరు 12, 2007

శా. ప. III స. వాల్యూం -- IV నంబరు -- 3

శక సంవత్సరము - 1929, కార్తీకం - 21

**MONDAY, THE 12th NOVEMBER, 2007**

**L.C. III S. VOL-- IV No. - 3**

21 - Karthik, 1929 - S.E.

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | ః | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటి ఛైర్మన్ | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి.కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా.(శ్రీమతి)మసాల పద్మజ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగోరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి.సుశీల |

------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
అధికార నివేదిక

( శాసన పరిషత్తు )
(మూడవ సమావేశము : మూడవ రోజు )
**సోమవారము, నవంబరు 12, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

**4.** లఘుచర్చ

ఆయకట్టు అభివృద్ధి, జలయజ్ఞం గురించి

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. CHAIRMAN: Question Hour now.

శ్రీ దాడి వీరభద్రరావు(విశాఖపట్నం): అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మొషన్ ఇచ్చాము సార్.

మిస్టర్ ఛైర్‌మెన్: వీరభద్రారావుగారు, నాగేశ్వరరావు గారు I will discuss the matter. I will call to my Chambers. నేను పిలిచి నా చాంబర్‌లో మాట్లాడతాను. I have taken note of it.

శ్రీ దాడి వీరభద్రరావు: సభను వాయిదా వేసి ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి మాట్లాడండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : లేదు, వినండి వీరభద్రరావు గారు క్వశ్చన్ అవర్ కాగానే నేను ఛాంబర్‌లోకి పిలిపించి మాట్లాడతాను, సభనెందుకు వాయిదా వేయాలి?.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులందరికి నేను మనవి చేసేది. మనం మెదటి రోజు నుంచి కూడా అనుకుంటునే వున్నాము. మనము ఎన్నో ఆలోచనలతో చాలా హుందాగా గౌరవప్రదంగా సభను నడిపించుకుందామని అనుకున్నాము. ఎక్కడో ఏవో జరిగాయని, ఇక్కడ అట్లాంటి పద్ధతులకు ఆస్కారం లేకుండా జరుపుకుందామని నిర్ణయించాం. మొన్న ఏదో జరిగింది దానిమీద నోటీసు ఇచ్చారు. నేను మనవి చేసేదేమిటంటే ఇలాంటివన్నీ కూడా సభలో చర్చించుకొని సమయాన్ని వృధా చేసి ఇంకా వేడి పుట్టించి ఒకరిపైన ఒకరికి మనస్తాపం కలిగించే దానికంటే. ఉత్తమోత్తమ పద్ధతి నా సూచన తమకి ఏమంటే. గౌరవ ప్రతిపక్ష నాయకులను, సుధాకర్ రెడ్డిగారిని, వీరిరువురికి సంబంధం లేని నలుగురు పెద్ద మనుషులను పిలవండి.

మిస్టర్ ఛైర్మన్: ఫ్లోర్ లీడర్స్ వున్నారు కదా.

శ్రీ కె.రోశయ్య: వారిష్టం, మీ ఇష్టం నాకేమి అభ్యంతరం లేదు. నేను అనుకున్నది ఏమిటంటే నలుగురిని పిలిచి మాట్లాడితే మంచిది. పరిష్కారం చేసుకుంటే గౌరవప్రదంగా వుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: అట్లాగే,

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మనము ఇక్కడ సమాయాన్ని వృధా చేయవద్దు. సాధారణ విషయంలో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చేముందు, ఇతరత్రా మార్గాలేమైనా వున్నాయేమో ఆలోచన చేయాలి. రూల్స్ మీకందరకు ధరోగా తెలుసు, ఒక అత్యవసర పని ఉంటే, నిన్నో మొన్నో శాసన సభా సమావేశాలు వాయిదా పడిన సమయంలో. ఒక తీవ్రమైన సంఘటన ఏదైనా జరిగితే మరో పద్ధతిలో ఇక్కడ రెయిజ్ చేసేదానికి ఆస్కారం లేదు కాబట్టి, దానిని అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా రెయిజ్ చేయడం సబబు. ప్రభుత్వం కూడా మీరు రెయిజ్ చేసిన దానిని నోటీసులోకి తీసుకొనికి సమాధానం ఇస్తుంది. అట్లాకాకుండా అడ్జర్న్‌మెంట్ మోషన్ పేరుతో రొటీన్ మేటర్స్‌ని మనం తీసుకురావడం మొదలుపెడితే. సమయాన్ని వృధాచేసుకున్న వాళ్లమవుతాము. అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి ఇచ్చిన ప్రొవిజన్‌ను సద్వినియోగం చేసుకున్నవాళ్లంకాము. కాబట్టి మీరంతా ఆలోచించమని, ఈ సభా గౌరవాన్ని పెంచే విధంగా మనందరం కలసి సభను నడిపించుకుందాం, ఆదర్శప్రాయంగా వుందాం. మీరు బయటి వార్తలను వింటున్నారు ఏమి రాస్తున్నారో పత్రికలలో విషయాన్ని చూసినప్పుడు ఆవేదన కలుగుతుంది. మీకు కూడా మనస్థాపం కలుగుతుంది. అందరం ఒకటే ఆలోచనతో వున్నాం కాబట్టి, పెద్దలను పిలిచేటప్పుడు అందరితోబాటు పెద్దలు రామయ్యగారిని కూడా పిలవండి

మాట్లాడేటప్పుడు వారిని కూడా పిలవండి. ఇలాంటివి మరలా మరలా పునరావృతం కాకుండా మాట్లాడుకుందాం. ఉద్రేకం వస్తే కూడా సర్దుకోవాలి. నిగ్రహంగా వ్యవహరించి సభ గౌరవాన్ని పెంచాలని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ మంత్రిగారు చెప్పినట్లు మొన్న సభలో జరిగిన విషయం గురించి సభలోనే చర్చించాలని మేము పట్టు పట్టడం లేదు. మీరు కూడ హామీ ఇచ్చారు తప్పనిసరిగా పిలిపించి మాట్లాడతానని, పరిష్కారం చేస్తానని చెప్పారు. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత, ఆ విషయం మీద అందరు పెద్దలను ఫ్లోర్ లీడర్సును కూడ పిలిచి మాట్లాడండి. ఈ సమస్యను పరిష్కరించి సభ్యులకు తగిన రక్షణను కల్పించాలని కోరుతున్నాను. రెండవది మంత్రిగారు చెప్పినట్లు ఈ అత్యవసర ప్రాధాన్యత కలిగిన అంశాల మీద. మేము ఏదైనా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినట్లయితే దానిని క్వశ్చన్ అవర్ ముందే చర్చించాలని మేము అడుగుతున్నాము. కాని క్వశ్చన్ అవర్ తరువాత చర్చించాలని చెప్పి మొన్న లాస్ట్ వీక్ హామీ ఇచ్చారు. కాని ఆ హామీ నిలబెట్టుకోవడానికి కావలసిన పరిస్థితులు కల్పించలేదు. అందుచేత మా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పూర్తిగా చర్చకు రాకుండా పోయిన పరిస్థితులున్నాయి. కనీసం మెన్షన్ చేయడానికి కూడా అవకాశం కలుగలేదు. ఒకవేళ ఏదైనా ఛైర్మన్ గారు క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత దాని గురించి మాట్లాడడానికి అవకాశం ఇస్తానన్నప్పుడు. తప్పనిసరిగా ఆ అవకాశం క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ఇచ్చేలాగా ఆ సాంప్రదాయాన్ని పాటించి అమలు చేస్తే బాగుంటుంది. తరువాత దానికి అవసరమైన పరిస్థితులు రిపీట్ చేయడమో. వేరే రూపములో మేము ఈ సభలోకి తీసుకురావడవడమో, దానికి ఒక పరిష్కార మార్గం సూచించేటువంటి పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాము.

MR.CHAIRMAN : I am coming to that only. I have got an Adjournment Motion on the alleged attack on Journalists at Kodumuru of Kurnool district. It was given by Sri K. Dileep Kumar garu and others. Another notice was given on the same subject by Sri Puvvada Nageswara Rao garu. On the same subject of attack on journalists, notice was given by Sri Ch. Seetharamulu and another notice was also given by Sri M.V.S. Sarma garu and others. All these notices have been received. I will call the Home Minister to my Chambers and in your presence I will discuss and dispose of these matters.

శ్రీ యం.వి.యస్.శర్మ(శ్రీకాకుళం, విజయనగర, విశాఖపట్నం): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. మిగతా విషయాలు పోస్టుపోన్ చేసి దీని మీద చర్చించాలని అందరినీ కోరుతున్నాను.

MR.CHAIRMAN : I am telling in clear words. I will call the Home Minister. I will discuss in your presence. You leave the matter to me.

శ్రీ యం.వి.యస్.శర్మ: పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించిన విషయం సార్

MR. CHAIRMAN: I know. I will discuss this matter. I know very much. Let me discuss.

(అంతరాయం)

శ్రీ యం.వి.యస్.శర్మ: పత్రికా రంగం నుంచి వచ్చామండి పత్రికల పై దాడి జరిగినప్పుడు కూడా మాట్లాడకుండా ఎలా వుంటాం.?

MR. CHAIRMAN: We will discuss this matter in the Chambers. Let me know the development of every thing. I will discuss this matter with the Home Minister in your presence.

శ్రీ దాడి వీరభద్రరావు: జర్నలిస్టులపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దాడుల పై హోం మినిస్టర్‌గారిని పిలిపించి సభలో స్టేట్ మెంట్ ఇప్పించాలని కోరుతున్నాను.

(చర్చకు అవకాశం ఇవ్వమని గౌరవ ప్రతిపక్ష నాయకులు అంతరాయం కలిగించ సాగారు)

శ్రీ యం.వి.యస్.శర్మ: అధ్యక్షా ఇది పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశం దయచేసి చర్చకు అవకాశం ఇస్తే బాగుంటుంది.

MR. CHAIRMAN: I have already told you. You know. I will talk to the Home Minister in your presence.

(అంతరాయం)

The other Adjournment Motion given by Sri Syed Altaf Hyder Razvi garu regarding the alleged police raids in city and harassment of local residents in the name of crack down on foreigners staying illegal is also disallowed. This is very important. I have noted your point also. I will discuss in your presence with the Home Minister. Now let us go to Question Hour.

ఉ.10.10

(అంతరాయం)

( పత్రికా స్వేచ్ఛ వర్ధిల్లాలి, పత్రికా స్వాతంత్ర్యం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ, టిఆర్ఎస్ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నిజాంసాగర్ క్రింద గల అలీసాగర్‌కు నీటి విడుదల

**ప్రశ్న నెం.21(322)**

Sri Venkat Rami Reddy Reddygari (Nizamabad)- Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that due to non-release of water from Nizamsagar to Alisagar, the ryots are unable to raise crops; and

b) if so, whether there is any proposal to pay them compensation?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) Yes, Sir. There were no releases during the kharif 2007 from Nizamsagar to Alisagar. But, however, Ryots raised crops to an extent of 73,000 Acres upto

Alisagar and 35,000 Acres between Alisagar and Guptha balance reservoirs under bore wells during khariff 2007-08.

b) No. Sir.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి: అధ్యక్షా, ఇంత చిన్న ఆన్సర్ ఇస్తారంటే నేను ఈ క్వొశ్చన్ వృధాచేసే వాడిని కాదు. ఇంతకుముందు ఈ హౌస్ జరిగినప్పుడు క్వొశ్చన్ వేస్తే మీరు జవాబు ఇవ్వడం జరిగింది. సింగూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నిజాంసాగర్‌కు నీళ్లు ఇస్తామని పోయిన సమావేశంలో చెప్పడం జరిగింది. కావాలంటే కాపి కూడా వారికి పంపిస్తాను. Singur Balancing Reservoir and Nizamsagar are the both sides of the same coin. దానికి దీనికి లింక్ వుంది కాబట్టి మంత్రిగారిని చెప్పమనండి నేను సప్లమెంటరీస్ అడుగుతాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వారు అడగవలసిన ప్రశ్న మళ్లీ ఒకసారి వేయమనండి.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెబుతున్నారు? నిజాంసాగర్ నుంచి ఆలీసాగర్ వరకు నీరు ఇవ్వలేదు నీరు లేవని చెబుతున్నారు. నిజాంసాగర్‌కు నీరు ఇవ్వకపోవడానికి కారణం సింగూరు డ్యామ్‌కు నీరు విడుదల చేయవలసి వున్నది విడుదల చేయలేదు. పోయిన సెషన్‌లో క్వొశ్చన్ వేస్తే పంపించినారు. సింగూర్ నుంచి నిజాంసాగర్‌కు విడుదల చేస్తామని ఒక్క చుక్క కూడా విడుదల చేయలేదు. దీనికి కారణం చెబితే నేను సప్లమెంటరీ వేస్తాను.

SRI PONNALA LAKSHMAIAH: The question - whether it is a fact that Singur Balancing Reservoir is releasing water to the irrigation under Nizamsagar Project? దీనికి సమాధానం ఎస్ అన్నాము. ఇది సర్వసాధారణంగా అవసరాన్ని బట్టి లెవెల్సును బట్టి నీరు విడుదల చేసే కార్యక్రమం, ఇది జనరల్ క్వొశ్చన్ జనరల్ ఆన్సర్ వచ్చేసింది. తరువాత the question is - whether it is a fact that the said Reservoir is under the control of Hyderabad Metro Water Supply Works? The answer was - No. The next question - whether it is a fact that the ryots of Nizamsagar Project are facing much difficulty due to insufficient water? The answer is - Yes. ఇన్‌సఫిషియంట్ వాటర్ ఉండడంవల్ల రైతులకు ఇబ్బంది జరుగుతుందని దాంట్లో మనం చేశాం, టైల్ ఎండ్ ఆలీసాగర్ లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 53,793 ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం . ఈ మధ్యనే ప్రారంభం చేసిన సంగతి వారికి కూడా తెలుసు. తరువాత గుత్పా లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 38,792 ఎకరాలకు వచ్చే నెల లోపల అది విడుదల చేసే అవకాశం వున్నది. ఈ విధంగా మేము సమాధానం ఇచ్చాము. మోడర్నైజేషన్ గురించి అందులో వుంటే శాశ్వత ప్రాతిపదికగా నీరు అందించడానికి ఇబ్బందులు తొలగించడానికి దాదాపు 455కోట్ల రూపాయలు ఆధునిక కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుంది అనే మాట చెప్పాము.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు అధికారం చేపట్టిన తరువాత నిజాంసాగర్ టు ఆలీసాగర్ ఒక పద్ధతి, ఆలీసాగర్ తరువాత ఇంకొకటి, ఆలీసాగర్, గుత్పా పథకాలు చేపట్టి ఆలీసాగర్ తరువాత ఉన్న ఏరియాస్ ఏవైతే చేస్తామన్నారో రాజశేఖరరెడ్డిగారు చేస్తామని అన్నారు. We are very thankful to him. నిజాంసాగర్ నుంచి ఆలీసాగర్ వరకు ఒక్క నాటు కూడా వేయలేదు. ఒక్క చుక్క నీరు కూడా విడుదల చేయలేదు.

CHAIRMAN: What is your supplementary question?

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి: అధ్యక్షా, 93 జిఒను రద్దు చేయమని కోరుతున్నాము. అసలు సింగూరు డ్యామ్ నుంచి లిఫ్టు ఇరిగేషన్ పంపింగ్‌తో చేస్తున్నారు. గ్రావిటీతో చేస్తున్నారు. గ్రావిటీ మొత్తం చేయడంలేదు, పంపింగ్‌తో చేయడం లేదు. ఈ పంపింగ్ సింగూరు నుంచి చేసినట్లయితే 518 లెవెల్ మెయిన్‌టెయిన్ చేస్తే 6.5 టిఎంసి నీరు హైద్రాబాదు సిటికి రావలసి వుంటే 11, 12, 13, 14 టిఎంసిల వరకు కూడా ఆగడం లేదు. న్యాయంగా హైద్రాబాదు సిటికి రావలసిన వాటర్ 7 టిఎంసిలు, కాకపోతే ఇంకొక 3 టిఎంసిల వాటర్, మొత్తం 10 టిఎంసి వాటర్ రిజర్వు పెట్టుకొని విడుదల చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఇప్పుడు పంపింగ్‌కు విద్యుచ్ఛక్తికి కొదవలేదు. పంపింగ్ సింగూరు నుంచి గ్రావిటి ద్వారా కొంత నీరు విడుదల చేస్తున్నారు. పంపింగ్ చేస్తున్నారు అలాగే సింగూర్ నుంచి చేయమని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న నిజాంసాగర్‌కు సంబంధించిన అంశం మీద అడిగారు. ఈ సంవత్సరం నీరు రాలేదని మాట చెప్పాను. ఆలీసాగర్ వరకు నీరు ఖరీఫ్‌కు విడుదల చేయాలి. అయినప్పటికి కూడా అలీసాగర్‌వరకు 52 వేల ఎకరాలలో ప్యాడీ, 21 వేల ఎకరాలలో ఐడి క్రాప్సు, మొత్తం 73 వేల ఎకరాలలో బోర్‌వెల్సు క్రింద పంట వేసుకున్నారు. అదే విధంగా ఆలీసాగర్ నుంచి గుత్పా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద 26 వేల ఎకరాలలోప్యాడీ, 9 వేల ఎకరాలలో ఐడి క్రాప్సు ,మొత్తం 35 వేల ఎకరాలలో బోర్‌వెల్సు క్రింద వేసుకున్నారు. ప్యాడీ 78 వేల ఎకరాలలో ఐడి 30 వేల ఎకరాలలో మొత్తం లక్షా 8 వేల ఎకరాలలో నిజాంసాగర్ ఆయకట్టు లోపల ఖరీఫ్‌లో బోర్ వెల్సు క్రింద పంట వేసుకున్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు కేవలం 4.6 టిఎంసిలు నీరు మాత్రమే ఉన్నాయి. గత సంవత్సరం 2 టిఎంసిలు మిగిలిన నీరు, ఈ సంవత్సరం వర్షాల వల్ల వచ్చిన నీరు కేవలం 2.6 టిఎంసిలు, మొత్తం 4.6 టిఎంసిల నీరు నిల్వ వున్నాయి. అవసరమైనప్పుడు ఈ పంటను కాపాడడానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి: సింగూరు అన్నా నిజాంసాగర్ అన్నా ఈ రెండు ఒకటే. సింగూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అంటే నిజాంసాగర్ అని ఎవరైనా చెబుతారు. సింగూరు నుంచి నీరు విడుదల లేదు కాబట్టి నిజాంసాగర్‌కు రాలేదు. నిజాంసాగర్ మీద వుండే జిఒ 93 రద్దు చేయాలని కోరుతున్నాను. వాటర్ పంపింగ్ చేయాలని కోరుతున్నాను. అయితే నిజాంసాగర్‌కు న్యాయం జరుగుతుంది పంపింగ్ చేయనన్నిరోజులు, వాటర్ లెవెల్ 20 టిఎంసి నుంచి డెడ్‌స్టోరేజ్ నుంచి హైద్రాబాదుకు పంపిస్తే 10 టిఎంసి వాటర్ వృధాగా వుంచితే ఏమి లాభం లేదు. నేను ఏమి అంటున్నాను గవర్నమెంటు పంపింగ్ చేసి సింగూరు నుంచి వాటర్ తీసుకుంటే సింగూరు నుంచి ఆల్‌రెడి పంపింగ్ చేస్తున్నారు. పంపింగ్ మొత్తం గ్రావిటి ద్వారా హైద్రాబాదుకు తెస్తే ఫర్వాలేదు. సింగసూరు డ్యామ్ వచ్చిన తరువాత పంపింగ్ చేస్తున్నారు. అదే సింగూర్ డ్యామ్ నుంచి చేస్తే లాభం అవుతుంది కదా! మొత్తానికి పంపింగ్‌చేసే లెవెల్ నిజాంసాగర్‌కు తగ్గుతుంది. 518, 10, 20 టిఎంసిలు డెడ్ స్టోరేజి వుండేది. మనకు నీరు వస్తాయని చెబుతున్నాను. హైద్రాబాదు పట్టణానికి నీరు రావద్దని ఎవరు చెప్పడం లేదు. హైద్రాబాదుకు 6,7 టిఎంసిలు వుంటే 12 టిఎంసిలు నీరు తీసుకున్నా ఫర్వాలేదు. కాని అసలు వాళ్లకు ఇవ్వకపోతే ఎట్లా సర్?

ఉ.10.20

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సాంకేతిక అంశాల మీద మాట్లాడుతున్నారు. ఇవన్నీ గతంలో పరిశీలించిన తర్వాతనే సింగూర్ లెవెల్స్ ప్రతి నెలా 1వ తేదీన ఏ లెవెల్లో ఉండాలనేది నిర్ణయించడం జరిగింది. దాని ప్రకారమే నవంబరు 1న 1710.2 అడుగుల ఎత్తు నీళ్లు ఉండాలని గతంలో నిర్ణయించడం జరిగింది. ఈ రోజు 1711 అడుగులు, అంటే ఒక అడుగు అధికంగా ఉంది. గత 1999 నుంచి ఇప్పటి వరకూ అవసరమైన మేరకు నీటి లభ్యతను బట్టి 1999-2000లో 4 టిఎంసి నీళ్లు, 2000-01లో 3.11 టిఎంసి, 2001-02లో 2.6 టిఎంసి, 2003-04లో 3.6 టిఎంసి, 2005-06లో 7.2 టిఎంసి, 2006-07లో 7.3 టిఎంసి నీళ్లు నిజాం సాగరుకు విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు బోర్‌వెల్సు కింద 1 లక్షా80 వేల ఎకరాల పంటలు వేశారు. దీనికి అవసరమైన నీటిని, పంటలను కాపాడటానికి నిజాంసాగరు నుంచి గాని, నీటి లభ్యతను బట్టి లెవెల్సు మెయిన్‌టెయిన్ అయ్యేక సింగూరు నుంచి గతంలో మాదిరిగా నీళ్లను విడుదల చేసే అవకాశం పరిశీలించి, పంటలను కాపాడే విధంగా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆందోళన అవసరం లేదు. తర్వాత, జీవోను క్యాన్సిల్ చేయాలన్నది, లిఫ్ట్ విషయం సాంకేతిక విషయాలు. వీటిని కూలంకషంగా ప్రభుత్వం మరొకసారి పరిశీలిస్తుంది.

శ్రీ ఆర్. వెంకట రామిరెడ్డి : మంత్రి గారు చెప్పినట్లు, ప్రభుత్వమే తప్పు చేస్తే ఎట్లా? The Government has got an opportunity to rectify the mistake committed by the previous Government with respect to Nizamsagar. ఇప్పుడు అవకాశం ఉంది. పవర్ ఉంది. ఇప్పుడు చేయవచ్చు.

శ్రీ చుక్కా రామయ్య(వరంగల్, ఖమ్మం, నల్గొండ) : హైదరాబాదు జనాభా దినదినం పెరుగుతూ వుండటం వల్ల మీరు హైదరాబాదుకు నీరు ఇస్తున్నారు. నిజాంసాగరు నుంచి ఎక్కువగా నీరు రావలసి వుంది. కాని అలీసాగరు వద్ద మాత్రం ఆంక్షలు పెడుతున్నారు. నిజాం సాగరు కట్టింది కేవలం నిజామాబాదు కోసమే. ఇది నిజాం కాలంలో నిజాం కట్టిన ఆయకట్టు. నిజాం సాగరు ప్రాజెక్టు నుంచి నిజామాబాదుకు ఎక్కువ నీరు రావలసి వుంది. హైదరాబాదు జనాభా పెరిగితే దానికి అనుగుణంగా వేరే ఏర్పాటు చేయాలి గాని, హైదరాబాదు జనాభాను దృష్టిలో పెట్టుకుని నిజామాబాదుకు అన్యాయం చేస్తే అది తప్పని ప్రభుత్వం గుర్తిస్తుందా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రశ్న సరిగ్గా అవగాహన చేసుకోలేకపోయాను.

శ్రీ చుక్కా రామయ్య : అర్థం కాకపోవడం మా దురదృష్టం అనుకుంటాను. నిజామాబాదుకు రావలసిన నీటిని మీరు అందించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నిజాంసాగరు ప్రాజెక్టులో నిజాంసాగరు ఆయకట్టుకు మాత్రమే నీటిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వేరే డైవర్షను లేనే లేదు.

శ్రీ సిహెచ్. సీతారాములు : అమలు జరగలేదు కదా. వెనకటి నుంచి చెబుతున్నారు. ఎప్పటి నుంచి నీళ్లు అందిస్తారు?

SRI PONNALA LAKSHMAIAH: I will verify.

శ్రీ ఆర్.వెంకట రామిరెడ్డి : నిజాం సాగరు గురించి అలా మాట్లాడటం అన్యాయం.

CHAIRMAN: Venkataram Reddy - you are making a thorough debate on this. You should have come in a different form.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, ఈ రోజు నిజామాబాదు జిల్లాను కాపాడవలసిన అవసరం ఉంది. గత నైజాం నిజాం సాగరును కట్టేక ఇంతవరకూ నిజాం సాగరును గురించి మాట్లాడిన వ్యక్తులు లేరు. ఈ గవర్నమెంటు, ముఖ్యమంత్రి గారు నిజాంసాగరులో నీటిని ప్రొటెక్టు చేయడానికి రూ.250 కోట్లతో వాటర్ లెవెల్‌ను పెంచడానికి ప్రయత్నం చేశారు. మొన్న రీసెంట్‌గా ఇనాగరేషన్ చేశారు. మినిస్టరు గారిని ఒకటే అడుగుతున్నాను. రేపు రబీ పంటలు వేయబోతున్నారు. దానిని కాపాడటానికి సింగూరు వాటర్‌ను విడుదల చేసి, నిజామాబాదు జిల్లాను, రైతులను కాపాడతారా?

శ్రీ బి. మోహనరెడ్డి (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్): మినిస్టరు గారు ఉపాధ్యాయుడు ఆన్సర్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇంతకంటే డీటెయిల్డుగా మాకు ఆన్సర్ కావాలి. నిజాంసాగరు, సింగూరుకు తల్లీబిడ్డల సంబంధం ఉంది. ఒకదగ్గర వాటర్ ఆపితే, ఇంకో దగ్గర రాదు. నిజాంసాగరులో వాటర్ రాకపోవడం వల్ల నిజామాబాదు జిల్లాలో భూములు సగం ఎండిపోయి, రైతులు పంటలు పండించుకోకుండా కూలీలుగా మారిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మినిస్టరు గారు అలీసాగరు ప్రారంభమైందని చెబుతున్నారు. అలీసాగరు ఎప్పుడు ప్రారంభం కావాలి? ఎన్ని నెలలు అయింది? మినిస్టరు గారంటున్నారు, ఎత్తిపోతల వచ్చే నెల ప్రారంభమవుతుందని. స్టేట్‌మెంటివ్వబోతున్నారు. ఇద్దరం వెడదాం రండి. అక్కడ ఏ విధంగా పనులు జరుగుతున్నాయో చూద్దాం. వచ్చే నెలలో గుత్ప, ఎత్తిపోతల ప్రారంభమయ్యే పరిస్థితి లేదు. ఒకసారి అధికారులను అడగండి. కనీసం 3 నెలలు పడుతుంది. అప్పుడు ప్రారంభించినా లాభం జరుగుతుంది. లేకపోతే పంటలు ఎండిపోతాయి. గుత్ప మీద స్టేట్‌మెంటు ఇవ్వాలి.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, నిజాం నవాబు నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం జరిపి, స్వాతంత్ర్యం పొంది, ఆ నియంతృత్వాన్ని తొలగించిన విషయం అందరకూ తెలుసు. అలాంటి నియంత పేరుతో ఇప్పుడు కూడా నిజాం సాగరు పేరును కంటిన్యూ చేయడం సమంజసమా? ఆ పేరును మార్చడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

SRI K.R. AMOS: This is most objectionable.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి (అనంతపురం): అధ్యక్షా.

CHAIRMAN: You are not signatory to this question.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : మంచి క్వశ్చన్ అధ్యక్షా. గవర్నమెంటుకి కూడా ఉపయోగపడుతుంది.

CHAIRMAN: I am not allowing you. Let the Minister give his Reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు రాజేశ్వరరావు గారు, మోహనరెడ్డి గారు, బసవ పున్నయ్య గారు అనుబంధ ప్రశ్నలు వేశారు. ఒక్క విషయం. ప్రభుత్వం జలయజ్ఞం మీద, ఆయకట్టు మీద షార్ట్

డిస్కషను ఉంది. మీ సూచనలు, సలహాలు దాని మీద అప్పుడు చెప్పవచ్చు. వివరంగా చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం రబీకి నీళ్ల గురించి ప్రశ్నించారు. ఇప్పుడు 4.6 టిఎంసి నీళ్లు ఉన్నాయి. ఖరీఫ్‌లో 1 లక్షా 80 వేల ఎకరాలు బోర్‌వెల్సు కింద ఇప్పటి వరకూ అలీసాగర్ క్రింద వేశారు. ఈ పంటను కాపాడటానికి అవసరమైన నీరు విడుదల చేస్తాము. దీనిని కాపాడేక, మిగిలిన నీటిని అవసరమైన ప్రాంతాలకు ఇచ్చే అంశం పరిశీలిస్తాము. దీని మీద ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
ఉ.10.30

అదే విధంగా, గౌరవ మిత్రులు మోహనరెడ్డిగారు అలీసాగర్ ఆలస్యం అయిందని అన్నారు. గుత్తా, కూడా వచ్చే మాసంలో కాదు, ఇంకా మూడు మాసాలని అన్నారు. ఈ విషయంలో లఘు చర్చ ఉంటుంది. ప్రభుత్వం సమాధానం చెబుతుంది. చాలా వివరంగా నాకు అవకాశం వస్తే చెబుతాను. గతంలో నాకు పూర్తి అవకాశం రాలేదు. ఈసారి పూర్తి అవకాశం ఇస్తే, అన్ని అనుమానాలు నివృత్తి చేసే విధంగా చెబుతాను. నేను కొంచెం సేపు చెబుతాను. లేకుంటే ప్రజలకు తప్పుడు సమాచారం పోతుంది. ఆలస్యం అయిందని అన్నారు. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. కావాలనే ప్రభుత్వం ఆలస్యం చేయలేదు. త్వరగా చేయాలనే ఉద్దేశ్యంతో ఉంది. ఆందోళన అవసరం లేదు. వారి ఆందోళన, మా కార్యక్రమాలకు ఊతం ఇస్తుందేతప్ప, మా కార్యక్రమాలను ఆలస్యం చేయదు. ఆలస్యం కాకుండా ఉండే పద్ధతులను అవలంభిస్తాము.

## దేవాలయ భూములను పేదలకు కేటాయించుట

ప్రశ్న నెంః 22 (338)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, దాచూరి రామిరెడ్డి(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), బాల సుబ్రమణ్యం విటపు(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), కచ్చా జార్జి విక్టర్ (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి) - గౌ.న దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) దేవాలయ భూముల ద్వారా లక్ష రుపాయల వార్షిక ఆదాయం కలిగిన దేవాలయాల వివరాలు ఏమిటి?

ఆ) సదరు భూములు వేలం పాట ద్వారా క్రమంగా కౌలుకు ఇవ్వడం జరుగుతుందా?

ఇ) గడిచిన 4 సంవత్సరాలలో, ఇంటి స్థలాలు లేదా సేద్యం కోసం పేదవారికి ఎంత మేరకు దేవాలయ బూములను ఇవ్వడం జరిగింది.

ఈ) ఏన్‌జిఓలు, టీచర్ల సహకార సం ఘాలకు దేవాలయ భూములను విక్ర యించాలని కోరుతూ ఏవేని ధరఖాస్తులు శాఖలో పెండింగర్‌లో ఉన్నాయా?

**దేవాదాయ శాఖామాత్యులు ( శ్రీ జె. రత్నాకరరావు )ః**

అ) లక్షరూపాయలకు మించిన వార్షిక ఆధాయం కలిగిన 623 దేవాలయాలు ఉన్నాయి.

ఆ) అవునండి

ఇ) గడిచిన నాలుగు సంవత్సరాలలోఇళ్లు స్థలాల కోసం 136 ఎకరాల 23 సెంట్ల భూమిని, సేద్యం కోసం 2,480 ఎకరాల 68 సెంట్ల భూమిని ఇవ్వడమయింది.

ఈ) అవునండి.

శ్రీ దాచూరి రామిరెడ్డిః  ఇళ్ల స్థలాలు ఇవ్వడానికిగాను ఫిబ్రవరి 4న మూడు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దేవాలయ భూములను కొనుక్కోవచ్చునని  ఉత్తర్వులో స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రం అంతటా సొసైటీలు ఏర్పాటు చేసి ధరఖాస్తులు చేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది. ఇప్పటివరకూ ఎన్ని ధరఖాస్తులు డిస్‌పోజ్ చేశారు? మిగిలిన ధరఖాస్తులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? స్పష్టంగా ఈ వివరాలు చెప్పమనండి. వేలం ద్వారా భూములకు ఇచ్చే లీజుకి సంబంధించి అన్ని జిల్లాల్లోకూడా పెద్ద పెద్ద వారు ఇంకా వారి కబ్జాలలో ఉంచుకొని చాలా తక్కువ అమౌంట్ చెల్లిస్తున్నారు.  ఇటువంటివి దృష్టిలో ఉన్నట్లయితే అటువంటివి అమ్మి సరైన లీజు రాబట్టడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె.రత్నాకరరావుః  అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులకు, టీచర్స్‌కి వేరేవారికి ఇచ్చే సమస్య ఇంతవరకూ ఉత్పన్నం కాలేదు. పేదవారికి 2,480 ఎకరాలు సాగు నిమిత్తం మూడు సంవత్సరాలకు లీజుకి ఇచ్చాము. 5 ఎకరాల లోపు ఉన్నవారికే ఇందులో ఇవ్వడం జరిగింది. వారన్నట్లు మా దగ్గర అటువంటిది పెండింగ్‌లో లేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డిః  కోఆపరేటివ్ సొసైటీలు ఎర్పాటు చేసుకుంటే, ఇళ్ల స్థలాలు ఇస్తామని ఉత్తర్వు ఉంది. కావాలంటే మంత్రిగారికి ఉత్తర్వు పంపిస్తాను.

శ్రీ జె. రత్నాకరరావుః  దేవాలయ భూములు ప్రభుత్వం, ఇతరులకు ఇవ్వడానికి వీలు లేదు. హైకోర్ట్ ఆదేశాలు ఉన్నాయి. అందుకుగాను ఆ అంశం మా వద్ద పెండింగ్‌లో ఉంది.

శ్రీ గిడుగు రుద్రరాజు(తూర్పు గోదావరి)ః ఈ లీజుకి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా  ప్రమాణికం ఏమైనా ఉందా?  ఆయా ప్రాంతానికి, నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వం ఏ విధంగా లీజుకి ఇస్తుంది? తూర్పుగోదావరి జిల్లా, అమలాపురానికి కనీసం ఎకరానికి 5 బస్తాలు ఇవ్వలేదు. గ్రామస్థులు మావద్ద విజ్ఞప్తి చేశారు. దానికి సంబంధించి స్టేట్‌వైడ్ పాలసీ ఏదైనా ఉందా? లేకుంటే ఫిక్సింగ్ అప్ ఆఫ్ రెవెన్యూ ఏ విధంగా చేస్తారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ జె. రత్నాకరరావుః  మొత్తం రాష్ట్రానికి సంబంధించి ఒకే సమస్య. ఎవరైతే బీదవారున్నారో వారికి తక్కువ భూమి ఉన్నవారికి లీజుకు ఇస్తున్నాము. ఇదివరకు ఉన్న లీజుకు పొడిగిస్తున్నాము. ఎవరికైతే పత్రాలు లేవో, దేవుడి పేరు మీద ఉన్నవాటిని ఓపెన్ ఆక్షన్ పెట్టి చేయడం జరుగుతుంది. ఓపెన్  ఆక్షన్‌లో అందరూ పాల్గొనవచ్చు. అందరికీ ఒకే విధంగా ఉంటుంది. వేరు వేరు ఉండదు.

శ్రీ సిహెచ్. సీతారాములుః  ఇళ్ల స్థలాలకు సంబంధించి రాష్ట్రంలో చాలా మంది పేదవారు దేవాలయ భూములకు సంబంధించి గుడిసెలు వేసుకోవడం జరిగింది. ఇప్పటికి రాష్ట్రంలో ఎన్ని దేవాలయ భూములలో పేదలు గుడిసెలు వేశారు, ఎన్ని గ్రామాలలో పరిష్కారం చేశారనేది తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండవ విషయం, ఈ దేవాలయ భూములకు సంబంధించి, హైకోర్ట్‌లో స్టే ఉందని అధికారులు చెబుతున్నారు. అది వాస్తవమా, కాదా? ప్రభుత్వ పరంగా స్టే వెకేట్ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి? ఈ భూములు పేదవారి చేతులలో లేకుండా భూస్వాముల చేతులలో సబ్‌లీజుకి ఉన్న అంశాలు మంత్రిగారి దృష్టికి వచ్చాయా?

అది వాస్తవమా, కాదా? అయితే వాటి మీద చర్యలు ఏమిటి? పేదవారికి ఆ భూములను అందించి, లీజుకి ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా, సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు: దేవాలయ భూములకు సంబంధించి హైకోర్ట్ స్టే ప్రకారంగా, ప్రభుత్వానికికానీ, ఇతరులకుకానీ అసైన్ చేయడానికి, అమ్మడానికి వీలు లేదు. ఏదైనా అవసరం ఉంటే, ఇళ్ల స్థలాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ మమ్ములను పర్మిషన్ అడిగితే దాని ద్వారా ఇచ్చే ఆలోచన ఒకటుంది. రెండవది, ఏదైనా, దేవాలయాలకు సంబంధించి, లీజు భూమి, ఇంకా మా కంట్రోల్‌లో ఉన్న భూమిని అమ్మదలిస్తే ఓపెన్ ఆక్షన్ పెట్టాలని హైకోర్ట్ ఆదేశాలున్నాయి. గుడిసెలు వేసుకున్న వారిని ఎవరినీ తీయలేదు. కొన్ని చోట్ల విశాఖపట్టణం, సింహాచలంలో ఇళ్లు, గుడిసెలూ ఉన్నాయి. వారి గురించి ఆలోచన చేశాము. హైకోర్ట్ ఆదేశాల కొరకు ఆగాము. దాని కోసం ప్రయత్నం చేస్తున్నాము. హైకోర్ట్ ఆదేశాల మేరకు ఓపెన్‌గా అమ్మడానికి వీలు లేదు. అవసరం ఉంటే, కలెక్టర్‌ద్వారా అప్రోచ్ అయితే అనుమతి ఇస్తామన్నాము కాబట్టి అటువంటి వారికి ఆ విధంగా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. కొన్ని పక్కా ఇళ్లు కట్టారు. వాటికి సంబంధించి, వారితో మేము సంప్రదించి మార్కెట్ వ్యాల్యూకి తగ్గించి చేయాలనే ఆలోచనతో ఉన్నాము. వారిని ఎక్కడా తీసివేయాలనే ఆలోచన లేదు.

శ్రీ సిహెచ్. సీతారాములు: రాష్ట్రంలో ఎన్ని గ్రామాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయి? ఆ వివరాలు ఏమిటి?

శ్రీ జె. రత్నాకరరావు: ఈ మధ్య దేవాలయ భూములు చాలా చోట్ల ఉన్నాయి. ఈ భూముల ల్యాండ్ వాల్యూ పెరగనప్పుడు మాకు ఎవరూ డబ్బులు ఇచ్చేవారు కాదు. అన్యాక్రాంత భూములు చాలా ఉన్నాయి. వాటన్నింటిని ప్రభుత్వం కోర్ట్ కేస్ ద్వారా వెకేట్ చేయించడం జరుగుతుంది. అలా చేసిన భూములను ప్రభుత్వం పరిరక్షిస్తుంది. అక్కడక్కడ కాంపౌండ్‌వాల్స్ కట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలా కాపాడుతున్నాము. ఇలా చేయడంతప్పు, ఎవరికీ నామినేషన్ మీద ఇవ్వడం లేదు. పెత్తందార్లు, భూస్వాములకు లీజుకి ఇచ్చారన్నారు. అటువంటిది ఏమైనా ఉంటే వెంటనే వాటిపై చర్య తీసుకుంటాము. పేదలకు వాటిని ఇచ్చే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: వారు ప్రస్తావించిన సింహాచలం దేవాలయ భూములు ఐదు పంచాయితీల దేవాలయ ఆస్తులా? లేక అది ప్రజల ఆస్తా? అక్కడ ఆర్‌డిఓ., కోర్ట్‌లో తేల్చుకోమని హైకోర్ట్ ఆదేశించింది. 2,000 మంది 5 పంచాయితీ భూములను కొన్నవారు రిట్ పిటీషన్స్ వేశారు. ఇంతవరకూ పరిష్కారం కాలేదు. దీనిమీద దేవాదాయశాఖ గతంలో ద్రోణంరాజు సత్యనారాయణగారు ఛైర్మన్‌గా, వారి ఆధ్వర్యంలో కమిటిని వేసింది. వారు చనిపోయిన తరువాత ఎవరినీ ఛైర్మన్‌గా వేయలేదు. ఆ కమిటి ఒక్కసారి కూడా కూర్చోలేదు. టీచర్స్ అసోసియేషన్‌వారు డైరెక్ట్‌గా స్థలాలను కొనుక్కున్నారు. రిజిస్ట్రేషన్ కూడా అయింది. 25 సంవత్సరాల పాత చరిత్ర పరిశీలించిన తరువాత ఎల్ఐసి.,ఇతర బ్యాంకులు లోన్స్ ఇచ్చాయి. ఇప్పుడు దేవాదాయ శాఖ వారు ఆ భూములు మావి అని క్లెయిమ్ చేస్తున్నారు. అది న్యాయం కాదని ఎంప్లాయిస్ అసోసియేషన్, టీచర్స్ అసోసియేషన్ తమదని అడుగుతున్నారు .

ఉ.10.40

పరిష్కారం కాలేదు. అందుకోసం వేసిన కమిటీకి తిరిగి ఛైర్మన్ పదవిని కొత్త వారితో నామినేట్ చేసి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఇక్కడ దేవస్థానానికి సంబంధించిన స్థలాలను కొనుక్కుని ఇళ్లు కట్టుకున్న వారి సమస్యను సామరస్యంగా పరిష్కారం చేసే యోచన ప్రభుత్వానికి ఏదైనా ఉందా అని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ జె. రత్నాకర రావు : అధ్యక్షా, 5 గ్రామాలలో పోలీసులు దేవస్థానానికి లైట్సు ఇచ్చారు. దేవస్థానానికి దాదాపు 11 వేల చిల్లర ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఆ 11 వేలలో కొంత భూమి సింహాచలానికి సంబంధించినది ఇతరుల కబ్జాలో ఉంది.

MR. CHAIRMAN : It is a separate question

శ్రీ జె. రత్నాకర రావు: అధ్యక్షా, వారు అడిగారని చెబుతున్నాను.

## పరిశ్రమలు సామాజిక బాధ్యతను పాటించుట

ప్రశ్న నెం: 23(233)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) స్థానిక వనరులపై ఆధారపడిన పరిశ్రమలు ఏ మేరకు కార్పొరేట్ సాంఘిక బాధ్యతలను చేపడుతున్నాయి?
ఆ) ఈ విషయాన్ని అమలు పరచడం కోసం ప్రభుత్వం ఏదేని షరతును విధించిందా?
ఇ) అయితే ఆ వివరాలేమిటి?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి (శ్రీమతి డా. జె. గీతారెడ్డి) :**

(అ,ఆ,ఇ) కార్పొరేట్ సాంఘిక బాధ్యతల విషయంలో పరిశ్రమలకు ప్రభుత్వం ఎటువంటి మార్గదర్శకాలను లేదా ఆదేశాలను జారీ చేయలేదు. అయితే, భారీ పరిశ్రమలు ఒక వైవిధ్యమైన, సామాజిక సేవా కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా స్వచ్ఛంద ప్రాతిపదికపై కార్పొరేట్ సామాజిక బాధ్యతలను చేపడుతున్నాయి.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, వివిధ ప్రాంతాలలో లభిస్తున్న సహజ వనరులను ఉపయోగించుకుని అనేక పరిశ్రమలు నిర్వహించబడుతున్నాయి. ఒక ప్రక్క అభివృద్ధి జరుగుతున్న మాట వాస్తవమే కానీ పర్యాటకులకు విఘాతం కలుగుతుందని, అంతకంటే ముఖ్యంగా అక్కడ ఉన్నటువంటి జన

జీవితం ఛిద్రం అవుతున్న పరిస్థితులున్నాయి. అందువల్ల ఈ కార్పొరేట్ సాంఘిక బాధ్యతను కేవలం మొక్కుబడి కార్యక్రమంగా మాత్రమే కాకుండా ఖచ్చితంగా ఆ సహజ వనరులను ఉపయోగించుకుని లాభం పొందుతున్న పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో అవి అక్కడ ఉన్నటువంటి దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ప్రజానీకం యొక్క అభివృద్ధి కోసం కొంతైనా వెచ్చించ వలసిన బాధ్యత వారు గుర్తించేలా మనం చూడవలసిన అవసరం ఉంది. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత జీవో, ఎన్‌జీవో ఒక కొలాబరేషన్ అనే కొత్త కాన్సెప్ట్ తీసుకు వచ్చి అదే విధంగా ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలూ కలసి హ్యాండ్ ఇన్ హ్యాండ్‌గా ప్రయాణం చేయాలని పరిశ్రమల విషయంలోనూ పని చేస్తున్నారు. ఏ విషయంలో అయినా వారు చేస్తున్న నినాదానికి వీలుగా మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న కాన్సెప్ట్ ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చారు.

అదే ఇన్‌స్పిరేషన్‌ను పరిశ్రమలు కూడా తీసుకుని కేవలం ఏదో చిన్నా చితకా హెల్త్ క్యాంప్స్ పెట్టడంతో, సైక్లోన్సు వచ్చినప్పుడు చిన్న సైజు కార్యక్రమాలు మాత్రమే చేయడం కాకుండా ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళికలో అక్కడ ప్రజానీకం ఎవరైతే దాని వల్ల దెబ్బతింటున్నారో వారికి ప్రయాణానికి విఘాతం కలుగుతుందో దానిని సరిదిద్దడానికి పరిశ్రమలన్నీ ఖచ్చితంగా బాధ్యత అవలంభించడానికి మార్గదర్శకం కావాలని, ప్రభుత్వం హామీ ఇవ్వాలన్న సూచన చేయదలచుకున్నాము.

శ్రీమతి డా. జె. గీతా రెడ్డి : సార్, వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేనూ వారి ఆవేదనతో ఏకీభవిస్తున్నాను. అయినా ఇది సెంట్రల్ సబ్జెక్ట్. సెంట్రల్ లిస్టులో ఉంది. దీని గురించి మనం ఆదేశాలను ఇచ్చే అవకాశం లేదు. వారు చెప్పింది చాలా కరెక్టు. వారు ఇచ్చిన సూచనలను నేను తప్పనిసరిగా సెంట్రల్‌కు పంపించే అవకాశం ఉంటే తప్పకుండా పంపిస్తాను. వారు చెప్పింది నిజమే. చాలా పెద్ద పెద్ద కార్పొరేట్ పరిశ్రమలు వస్తున్నాయని , అవి బాధ్యత వహించాలని చెప్పారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారి గురించి ఎంతో గర్వంగా చెప్పుకోవచ్చు. వారు ఎప్పుడూ లేని విధంగా కార్పొరేట్ హౌసింగ్‌కి అందరినీ పిలిచారు. ఎడ్యుకేషన్ మినిస్టరు ఇక్కడ ఉన్నారు. ఎవరికీ ఈ ఆలోచన రాలేదు. కార్పొరేట్ వారి బాధ్యత ఏమిటన్నది వాళ్లకు తెలియజేస్తూ వాళ్లను కూడా భాగస్వామ్యం వహించమని చెబితే, దానిలో కార్పొరేట్స్ 30-35 మంది ముందుకు వచ్చారు. మేము రన్ చేస్తాము అని చెప్పడం జరిగింది. The great achievement of his అని చెబుతూ చాలా పరిశ్రమలు అన్నాయి. ఏదైనా ప్రత్యేక పరిశ్రమ గురించి వారికి అపోహలు ఉంటే, మాకు చెప్పమనండి. అలాంటి వారికి నేను మా డిపార్టుమెంటు ద్వారా తప్పకుండా ఇన్‌స్ట్రక్షన్సు ఇప్పిస్తాను.

నాకున్న ఇన్ఫర్మేషను ఏమిటంటే, జివికె ఫౌండేషను గురించి చెప్పుకోవాలి. వారు ఎన్నో స్కూలు ఎడ్యుకేషన్, మెడికల్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ తీసుకున్నారు. హైస్కూల్సును సపోర్టు చేస్తున్నారు. అలాగే 19 మంది ఎంబిబిఎస్ ఇంజనీరింగ్ స్టూడెంట్సుకు వారు పారితోషికం అందిస్తున్నారు. నేను జీవికె చేసే దానిని హర్షించాలని అనుకుంటున్నాను. ఇందిరమ్మ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి గారు మొదలు పెట్టారు. ఏమైనా ఆ అంశం పైన జివికె ఫౌండేషను 950 ఇళ్లను రూరల్ హౌసింగ్ స్కీం పొత్తూరు గ్రామం నెల్లూరులో వాళ్ల కూడా ఇళ్ల కట్టడానికి రూ.4 కోట్లు కలెక్టరుకు ఇవ్వడం జరుగుతోంది. అలాగే స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ను వారు బాగా సపోర్టు చేస్తున్నారు. సానియా మీర్జాకు టోటల్ సపోర్టు చేశారు. మన గవర్నమెంటు ఇచ్చినా కూడా వాళ్లూ ఇవ్వడం జరిగింది. అలాగే ఐటిసి కూడా చాలా చేస్తున్నది. వాటర్ షెడ్ ప్రోగ్రామ్సు చాలా చేశారు. ఎన్నో లెర్నింగ్ సెంటర్సు పెట్టారు. ఎన్నో మైక్రో క్రెడిట్స్ ఇస్తున్నారు.

ఎంప్లాయిమెంటు క్రియేట్ చేస్తున్నారు. విమెన్ ఎంపవర్‌మెంటు కూడా వారు చేస్తున్నారు. అందుకు ఎడ్యుకేషన్ ఇస్తున్నారు. భద్రాచలంలో బిటి రోడ్సు చేశారు. తలపాక గ్రామంలో స్ట్రీట్ లైట్సు ఇచ్చారు. ఖమ్మం జిల్లా బూర్గంపాడులో స్కూల్ బిల్డింగ్ వాల్ కట్టారు. రెడ్డీ ఫౌండేషన్ వారు కూడా చాలా చేశారు. నందీ ఫౌండేషన్ వారు మిడ్ డే మీల్సు పెడుతున్నారు. చాలా మందికి బేసిక్ వెహికిల్ కోర్సులు ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాల కొరకు నేర్పుతున్నారు. వారు ఆటోమొబైల్స్ మెకానిజం కోర్సెస్, కంప్యూటర్ కోర్సెస్ ప్రొవైడ్ చేస్తున్నారు.

ఇలా చేస్తూ పోతే ఒక్కొక్క సంస్థ ఎన్నెన్నో కార్యక్రమాలు చేస్తున్నది. జిఎంఆర్ గ్రూప్ ఇన్ అండ్ ఎరౌండ్ శంషాబాద్ ఏరియాలో, అక్కడే కాకుండా హర్యానా, పంజాబ్, ఢిల్లీ ,ఒరిస్సా, తమిళనాడుల్లో కూడా చాలా యాక్టివిటీస్ చేస్తున్నారు. గవర్నమెంటు స్కూల్సులో ఫ్యాన్సు టాయిలెట్సు, లైట్సు ఇస్తున్నారు. అక్కడ స్టూడెంట్సుకు ట్యూషన్సు పెట్టిస్తున్నారు. మెడికల్ కేర్, మొబైల్ కేర్ ఇస్తున్నారు. హైజినిక్ శానిటేషన్ ప్రొవైడ్ చేస్తున్నారు. మహిళలకు టైలరింగ్ క్లాసెస్ ప్రొవైడ్ చేస్తున్నారు. బాల్వాడీలు, అడల్ట్ లిట్రసీ ప్రోగ్రాము కండక్టు చేస్తున్నారు.

ఇవన్నీ చేస్తే, మరి దుర్గాప్రసాద్ గారికి ఏమైనా తెలిసి ఉంటే, ప్రత్యేకంగా వారేమైనా చెప్పదలచుకుంటే, ఆ విధంగా చెబితే బాగుంటుంది. వారు రిలయెన్సు ఇండస్ట్రీ గురించి మాట్లాడతారనుకున్నాను. రిలయెన్సు ఇండస్ట్రీ తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. వారు కృష్ణా జిల్లాలో ఉన్నారు. రిలయెన్సు సంస్థ వారు చాలా కోర్సులు ఇస్తున్నారు. If the Member wants, I will give the information.

SRI B. KAMALAKAR RAO: Even though it is the Central Government's subject, the Minister has given lot of information ., I request the Minister to formulate the procedure for the corporates.

CHAIRMAN: Geetha Reddy

శ్రీమతి డా. జె. గీతారెడ్డి : నేను ఆల్‌రెడీ ముందు మాట్లాడినపుడే చెప్పడం జరిగింది. వారు చేసిన సూచనలను తప్పనిసరిగా సెంట్రల్ గవర్నమెంటుకు ఫార్వార్డ్ చేస్తానని.

శ్రీ కె. జ్ఞానేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారు రూరల్ రెసిడెన్షియల్ స్కూల్సును కూడా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద వర్గీకరించడం నాకు ఆశ్చర్యంగా అనిపిస్తున్నది. ప్రభుత్వం 50 ఎకరాల భూమి ఇచ్చి, ఏటా 1 కోటీ 40 లక్షల రూపాయలు ఇచ్చి, దాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత అంటే మాకు నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు. కార్పొరేషన్సుకు సామాజిక బాధ్యత అంటే ఎంతమంది వచ్చారు? ఇది మొదటి ప్రశ్న. రూరల్ రెసిడెన్షియల్ స్కూల్సులో కార్పొరేట్స్‌ది సామాజిక రెస్పాన్సిబిలిటీ కాదు. అది సోషల్ ఇర్రెస్పాన్సిబిలిటీ అవుతుంది. లేదంటే, గవర్నమెంటుది ఇర్రెస్పాన్సిబిలిటి అవుతుంది.

రెండవది, రంగారెడ్డి జిల్లాలో , మహబూబు నగరు జిల్లాలో మీరు, సక్సెసివ్ గవర్నమెంట్సు వందల ఎకరాల భూమి ఇస్తూ పోతున్నాయి. మేము అడుగుతున్నది ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు భూమి రాయితీలుపై శ్వేత పత్రం ప్రకటించండి అని. పన్నుల్లో రాయితీలు, ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ రాయితీలు, భూమి రాయితీలు కార్పొరేషన్ సంస్థలు సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్నది ఏమిటన్నది కంపేరిటవ్ స్టేట్‌మెంటు

కనక మంత్రి గారు ఒక శ్వేత పత్రం రూపంలో ప్రజలకు ఇస్తే బాగుంటుంది. లేదా సభ కైనా తెలపండి. గత పదేళ్లుగా ఉన్న ప్రభుత్వం చేసిన వాటిని చెప్పండి. లేదా గత ప్రభుత్వం చేసినవి. ఎందుకంటే, చాలా సందర్భాలలో ఈ విషయం చెబుతున్నారు. లేదా, మూడున్నరేళ్లుగా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిన రాయితీలకు కూడా కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని ఇచ్చిన వాటిని పోల్చి, చూసి వారికి దీనిలో సామాజిక బాధ్యత ఏమిటో దాని పైన ఒక స్టేట్‌మెంటు సభ ముందు ఉంచాలని కోరుతున్నాను.
ఉ. 10.50

శ్రీమతి జె. గీతారెడ్డి ః సార్, గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ, రూరల్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ఏడ్వాలో నవ్వాలో తెలియడం లేదన్నారు. నిజంగా మీరు హర్షించాలి సార్ . ఎవ్వరూ ఆలోచించని విధంగా ఈరోజు చేస్తున్నాం . concerned..Minister is in the House, If you permit, he should be included in the answer.. వారికి సరైన జవాబు రావాలంటే సంబంధిత మంత్రిగారు ఇక్కడే వున్నారు, మీరు అనుమతిస్తే సమాధానం చెబుతారు. లేకపోతే let him...come in a separate form...

MR. CHAIRMAN ; Your question relates to the Minister for School. Education. ....

శ్రీ సిహెచ్. సీతారాములు ః మాకు అవకాశం ఇవ్వండి .

ఛైర్మన్ ః సీతారాములు గారూ, మీరు క్వశ్చన్ వేయలేదు. క్వశ్చన్ వేసింది దుర్గాప్రసాద్‌గారు. , Only one Member. only one supplementary. అందరూ చేతులు ఎత్తితే ఎలా? రోజూ పద్ధతి ప్రకారం అన్ని క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేయడం జరుగుతోంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించినదే. సార్, కార్పోరేట్ సంస్థలంటున్నారు, వాళ్లు అంత సక్కదనంగా చేస్తున్నారా సార్? కేవలం లాభాల కోసమే ......

ఛైర్మన్ ః ఎడ్యుకేషన్ సబ్జెక్టు మీద చర్చ వుంది. Every time . interpretation and discussion.. How cn the question hour go on. It is decided in the B.A.C. . When the subject of education comes, you can raise ....

శ్రీ సిహెచ్. సీతారాములు ః అధ్యక్షా, ప్రశ్న ఒకటైతే సమాధానాలు వేరే రకంగా వస్తున్నాయి. ఇప్పుడు కార్పోరేటు సంస్థల వాళ్లు సామాజిక బాధ్యతలు ఎంతవరకు నిర్వహిస్తున్నారు? నిర్వహించడానికి కావలసిన షరతులేమిటి? మంత్రిగారు కార్పోరేటు సంస్థలు చేస్తున్న మంచి గురించి చెబుతున్నారు. నా పాయింట్ ఏమంటే ఏఏ సంస్థలు ప్రభుత్వం విధించిన షరతులను అమలు చేయడం లేదు, అమలు చేయని సంస్థల మీద ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? ఆ వివరాలు తెలియజేయాలని మంత్రిగారిని మీద్వారా కోరు తున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డి ః సార్, మధ్యలో డిస్కషన్ కొద్దిగా అటువైపు పోయింది. అందుకే ఆన్సర్ పూర్తిగా చేయలేకపోయాను. కార్పోరేటు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇస్తున్న సబ్సిడీల మీద ఒక శ్వేతపత్రం విడుదల చేయమని నాగేశ్వరరావుగారు అడిగారు. ఒకవైపు మన రాష్ట్రానికి పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నపుడు, ప్రక్క రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయండీ. ఇండస్ట్రీస్ మన రాష్ట్రానికి వస్తే ఎంప్లాయిమెంట్ జనరేషన్ జరిగి నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. రెవెన్యూ జనరేషన్ సెకండరీ . నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందనే దృక్పథంతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు తన హయాంలో manufacturing sector ను బాగా ఎంకరేజ్ చేస్తున్నారు. మీరు గతంతో ఒకసారి పోల్చి చూడండి, గతంలో కేవలం ఐటి ఇండస్ట్రీస్‌ను మాత్రమే ప్రోత్సహించారు. అంటే అక్కడ కేవలం సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌కు మాత్రమే అవకాశాలు వుంటాయి, కానీ వారిని దృష్టిలో పెట్టుకుని ఈరోజు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఎంతో చొరవ తీసుకుని ఈ ఇండస్ట్రీస్‌ను ఆహ్వానిస్తున్నారు మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ క్రింద . షూ స్ తయారు చేసే అపాచీ ఇండస్ట్రీస్ వాళ్లు ఐదేళ్ల కాలంలో 30 వేల మందిని తీసుకుంటామన్నారు. మేము ల్యాండ్ ఇచ్చిన వెంటనే వాళ్లు కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టారు, ఆల్‌రెడీ మూడు వేల మంది అక్కడ పని చేస్తున్నారు. వాళ్లు వచ్చే సంవత్సరాలలో 30 వేల మందిని తప్పకుండా తీసుకుంటారు. అందులో 20 వేల మంది మహిళలుంటారు. అపారెల్స్ తయారుచేసే బ్రాండిక్స్ కంపెనీ వాళ్లు విశాఖపట్నంలో పనులు మొదలుపెట్టారు. పనులు పూర్తి కాక ముందే అందులో 20 వేల మందికి ట్రెయినింగ్ ఇస్తున్నారు. అందులో చాలా మంది మహిళలున్నారు. రంగారెడ్డి జిల్లాలో జెమ్స్ అండ్ జ్యువలరీస్ స్టార్ట్ చేశారు. కన్‌స్ట్ర క్షన్ పూర్తి కాకముందే రెండు వేల మందికి ట్రెయినింగ్ ఇచ్చి అబ్‌సార్బ్ చేసుకుంటున్నారు. ఆల్‌రెడీ వాళ్లు పనులు మొదలుపెట్టారు. నిరుద్యోగ సమస్య గురించి బయట చాలా మాట్లాడుతున్నారు. ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే తప్పనిసరిగా ఈ మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారులో ఇండస్ట్రీస్ రావాలి. ఇండస్ట్రీస్‌కోసం ప్రక్క రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. ఈరోజు గుజరాతు మొదటి స్థానంలో వుంది, మనం రెండో స్థానంలో వున్నాం, మన తర్వాత తమిళనాడు, మహారాష్ట్ర వస్తున్నాయి . మనం మంచి ఇండస్ట్రియల్ పాలసీని పెట్టాం, మంచి రాయితీలు ఇచ్చి ఇండస్ట్రీస్‌ను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం . మనం ఇస్తున్నటువంటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు నూరు శాతం రియాంబర్స్‌మెంటు , ఎలక్ట్రిసిటీ టారిఫ్ కూడా చాలా ఆకర్షణీయంగా వుంది. వ్యాట్ రీఫండ్ 25 శాతం వుంది. ఎవరైతే బాగా ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేస్తామంటున్నారో వారికి రాయితీలు కల్పిస్తున్నాం . మేము చేస్తున్నది మంచిదో, తప్పో మీ హృదయాన్ని అడగండి, మీరు అత్మసాక్షిగా తెలుసుకోవాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది. రాయితీలను ఇవ్వవలసిన అవసరం వుంది. రాయితీలు ఇవ్వకుంటే ఎవ్వరూ రారు. ప్రక్క రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే ఆటోమొబైల్స్‌కు సంబంధించిన పరిశ్రమ పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు)ః సార్, మాకూ అవకాశం ఇవ్వాలి.

MR. CHAIRMAN : There is a ballot system

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాదు)ః సార్, నాకు సమయం ఇస్తామన్నారండీ, అందుకే ఇప్పుడు అడుగుతున్నాను.

MR. CHAIRMAN ; *I am not allowing..*

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : సార్, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లిలో అనేక కంప్యూటర్ సంస్థలు వచ్చాయి. సామాజిక బాధ్యతగా ఆ సంస్థలు శేరిలింగంపల్లి మండలంలోని పాఠశాలలకు కంప్యూటర్స్ ఇచ్చే విధానం ఏమైనా వుందా? చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను. పెద్దపెద్ద కంప్యూటర్ సంస్థలు శేరి లింగంపల్లి ప్రాంతంలో చాలా వచ్చాయి. సామాజిక బాధ్యతగా ఆ సంస్థలు ఆ మండలంలో వుండే పాఠశాల లను అభివృద్ధి పరచడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? దయచేసి చెప్పండి.

ఛైర్మన్ : సామాజిక బాధ్యత అన్నది అన్ని డిపార్టుమెంట్స్‌కు వుందండీ. ఎ టు జడ్ వరకుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : సార్, మా జిల్లాలో రిలయన్స్ యాక్టివిటీ జరుగుతోంది, వారు సామాజిక బాధ్యత క్రింద అక్కడ ఏమి చేస్తున్నారో తెలుసుకోవాలి, ఒక నిముషం సమయం ఇవ్వండి సార్.

MR. CHAIRMAN ; : A person like you is also interrupting.

శ్రీమతి జె. గీతారెడ్డి : సుధాకర్‌రెడ్డిగారు అడిగిన దానికి సంబంధించి చెబుతున్నాను సార్. అక్కడ వున్న సంస్థలు కొన్ని స్కూల్స్‌ను అడాప్ట్ చేసుకున్నాయి. పర్టిక్యులర్‌గా ఎవరైనా చేసుకోలేదనే విషయం మాదృష్టికి తీసుకొస్తే తప్పకుండా we will direct them to adopt them.

ఉ 11.00

## క్వారీ యజమానులు పంచాయితీలకు రాయల్టీ చెల్లించుట

ప్రశ్న నెం.24(507)

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, (చిత్తూరు) – గౌరవనీయులైన గనులు, భూ విజ్ఞాన శాఖామంత్రి దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) చిత్తూరు జిల్లా పెద్ద పంజరి,పుంగనూరు, మాదన్నపేట మండలాలలోని క్వారీల నుండి ఎగుమతి అవుతున్న గ్రానైట్ పరిమాణం విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) క్వారీ యజమానులు పంచాయితీలకు రాయల్టీని చెల్లిస్తున్నారా, అయితే అందుకు వసూలు చేసిన మొత్తం ఎంత?

ఇ) క్వారీ యజమానులు అవసరం లేని వాటిని అమ్మేస్తున్నారా?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి ( శ్రీమతి పి. సబితా రెడ్డి ):**

అ) అవునండి.

ఆ) అవునండి. కౌలుదార్లు, గ్రానైటు తరలింపుపై అడ్వాన్సు సీనియోరేజి రుసుమును రాష్ట్ర సంచిత నిధికి ప్రత్యక్షంగా చెల్లిస్తున్నారు. ఆ మొత్తాన్ని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామ పంచాయితీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు వరుసగా 25:50:25 దామాషాలో పంచుతున్నది. 1989 నుండి అక్టోబరు 2007 వరకు వసూలు చేసిన మొత్తం ఈ క్రింది విధంగా వుంది.

| వరుస సంఖ్య | మండలం | వసూలు ఎం.ఆర్ (రూపాయిలు) |
|---|---|---|
| 1. | పుంగనూరు | 3,14,38,930 |
| 2. | మదనపల్లి | 52,81,032 |
| 3. | పెద్ద పంజరి | 19,21,838 |
| | మొత్తం | 3,86,41,800 |

ఇ. అవునండి

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి : ఈ క్వారీయింగ్ 17 సంవత్సరములకు ఈ అమౌంట్ totally disproportionate to the actuals. ఏ మాత్రం ప్రపోర్షనేట్‌గా లేదు. క్వారీ ఓనర్స్ అంతా కూడా ఇన్‌ఫ్లూయన్స్‌డ్ పీపుల్. They are making crores of rupees but paying very little to the Government. I request the Minister to get this examined. ఆనరబుల్ మినిష్టరు గారు ..... ఇచ్చిన ఎక్స్‌టెంట్ ఒకటి అయితే వారు క్వారీయింగ్ చేసే ఎక్స్‌టెంట్ ఎక్కువ వున్నది. విచ్చలవిడిగా క్వారీ ఓనర్స్ చేస్తున్నారు. మూడవది డిస్పోజల్ ఆఫ్ వేస్ట్. మేడం చెప్పినట్టు అవునండి అన్నారు. But the fact is ఈ క్వారీ ఓనర్స్ రోడ్డు సైడ్ తీసుకువచ్చి పెద్ద,పెద్ద బోల్డర్స్ వేసి ఆ రోడ్డు షోల్డర్స్ లేకుండా చేస్తున్నారు. దాని వల్ల ఏమవుతుందంటే లారీలుగానీ, వెహికల్స్ గానీ ఓవర్‌టేక్ చేసినప్పుడు పక్కకు పోలేక యాక్సిడెంట్స్ అయ్యే ప్రమాదం వుంది. విలేజర్స్ అంతా కూడా కంప్లెయింట్ చేశారు. కంప్లీట్‌లీ రోడ్డు షోల్డర్స్ అంతా కూడా బోల్డర్స్‌తో ఫిలప్ చేశారు. Because they don't want to spend money నేను కూడా ఈ మధ్య ఆ రోడ్డులో తిరిగినప్పుడు విలేజర్స్ కంప్లెయింట్ చేశారు. రోడ్ల పక్కన వుండే చెట్లకు కూడా ఈ విధంగా డంప్ చేసినందువల్ల ప్రమాదం వుంది. కాబట్టి, దీని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వేస్ట్ డిస్పోజల్ ఇన్‌స్పెక్షన్ చేయించి, లోకల్ మైనింగ్ అఫీషియల్స్ అవన్నీ ఇగ్నోర్ చేస్తున్నారు కాబట్టి వారి మీద కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ మండలాలకు సంబంధించి 67 గ్రానైట్ లీజులు వున్నాయి. కాని స్పెసిఫిక్‌గా ఎవరైనా లీజుదారుడు ఇచ్చిన ఏరియా కంటే ఎక్కువ చేసినట్లుగా వుంటే ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అయితే వేస్ట్‌ను రోడ్డు సైడు వేస్తున్నారని ఇంతకు ముందు చిత్తూరుకు సంబంధించి ఆ విధంగా రావడం జరిగింది. అప్పుడు కూడా డిపార్టుమెంట్ తరపున వేస్ట్‌నంతా తొలగించి ఆ సంబంధిత ఫ్యాక్టరీల వారు ఎవరైతే వున్నారో వారికి ఆదేశాలు పంపించి కూడా కొంచెం వేస్ట్‌ను తొలగించడం జరిగింది. ఈ మధ్య 1999 నుండి రూల్స్ మార్చడం జరిగింది. గ్రానైట్ కన్‌సర్వేషన్ రూల్స్

అని కూడా సపరేట్‌గా మార్చి తీసుకోవడం జరిగింది. ఈ క్వారీ మైనింగ్ పద్ధతి ప్రకారం చేయకపోయినా, లేకపోతే క్వారీ నుండి వేస్ట్‌ను తొలగించడానికి రూల్స్‌లో ప్రత్యేకంగా పెట్టుకోవడం జరిగింది. ఈ ప్రాబ్లమ్స్‌ను గ్రహించే, ఆ విధంగా ఎవరైనా రూల్స్‌ను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. లీజుదారులు లీజు ఇచ్చిన ఏరియాకన్నా ఎక్కువగా చేస్తున్నారని, విజిలెన్స్ వారిని పంపించి ఎంక్వయిరీ చేయించమని మీరు అన్నారు కాబట్టి తప్పకుండా, డిపార్టుమెంట్ తరపున ఆవిధంగా ఎవరైనా రూల్స్ అతిక్రమిస్తున్నారా, ఇచ్చిన 67 లీజులలో ఎవరైనా ఆవిధంగా చేస్తున్నారా? అనే విషయాన్ని తప్పకుండా ఎగ్జామిన్ చేయించి చర్యలు తీసుకుంటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకవేళ ఈ విధంగా డంప్ వేస్తున్నవాళ్లు కూడా తీయకపోతే వారు ఎకరానికి ఇంత అని డిపాజిట్ చేయడం జరుగుతుంది కాబట్టి, దాన్ని ఉపయోగించుకుని కూడా ఆ డంప్‌ను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము. జనరల్‌గా లీజుదారుడు తీసుకువచ్చి రోడ్డు సైడు వేయడానికి కొంచెం ఖర్చుతో కూడుకున్న పనే గాని, ఇది పాలిషింగ్ యూనిట్ వాళ్లు ఆ వేస్ట్ తెచ్చి అక్కడ వేస్తున్నారు అని మాకు వచ్చిన రిపోర్టు. దాని వల్ల అక్కడ వున్న ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఆ వేస్ట్‌ను తొలగించడానికి డిపార్టుమెంట్ ద్వారా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలయజేస్తున్నాను.

శ్రీ వై.వి. బాబూ రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు గ్రామ పంచాయితీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు 25 శాతం, 50 శాతం, 25 శాతం దామాషాలో ఇస్తున్నామని అన్నారు. కాని అది అవాస్తవం. రాష్ట్రం మొత్తం మీద ఎక్కడా కూడా గ్రామ పంచాయితీలకు, మా పంచాయితీరాజ్ మినిష్టరు గారు వున్నారు. చాలా సార్లు వారి దృష్టికి తీసుకుపోయాము, చాలా సార్లు లెటర్ కూడా పెట్టారు, అలా ఎక్కడా రావడం లేదు. రెండవదేమిటంటే ఇసుకకు ఎలా అయితే జిల్లా స్థాయిలో కమిటీ పెట్టి మ్యానిటరింగ్ పెట్టారో అలాగే రెడ్డప్పరెడ్డి గారు చెప్పినట్లు ఈ క్వారీయింగ్‌లో చాలా అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయి . కనుక ఇసుక టైప్‌లోనే, ఒక జిల్లా స్థాయి కమిటీని పెట్టి అందులో గ్రామ పంచాయితీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఈ బాధ్యత ఇస్తే సక్రమంగా జరిగే అవకాశం వుంటుంది. దాని పట్ల మీకేమైనా ఉద్దేశ్యం వుందా అని అడుగుతున్నాను. అలాగే పంచాయితీలకు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారు ?

శ్రీమతి పి. సబితారెడ్డి : అధ్యక్షా, 1994వ సంవత్సరం వరకూ ఈ కలెక్ట్ చేసిన రెవిన్యూ అంతా డైరెక్ట్‌గా లోకల్ బాడీస్‌కు ఇచ్చేవాళ్లము. తరువాత 1994వ సంవత్సరములో అకౌంటెంట్ జనరల్ గారు ఒక చట్టం ప్రకారం ఈ వసూలు చేసిన అమౌంట్ అంతా కూడా ఈ విధంగా లోకల్ బాడీస్‌కు ఇవ్వడం కరెక్ట్ కాదు, ముందుగా రాష్ట్ర ప్రభుత్వం పద్దుకు జమ చేసి ఆ తరువాత లోకల్ బాడీస్‌కు ఇవ్వవచ్చునేది చట్టరీత్యా వాళ్లు అబ్జెక్షన్ పెట్టారు కాబట్టి అప్పటి నుండీ, 1994 వ సంవత్సరం నుండి మనం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతుంది. డైరెక్ట్‌గా మేము ఇచ్చే అవకాశం లేదు కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం నుండి పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌కు ఇస్తారు. పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్ వాళ్లు ఆ విధంగా జిల్లా పరిషత్తులకు అలాట్ చేస్తారనేది గౌరవ సభ్యులే చెప్పియున్నారు కాబట్టి ఆ విధంగా ఇవ్వడం జరుగుతుంది. మేమయితే ఎక్కడ ఏ జిల్లాలో ఎంత కలెక్ట్ చేస్తున్నామనేది ఆ జిల్లాకు సంబంధించి మైనింగ్ ఏ.డి. ప్రతి నెలా డి.పి.ఓ.కు మెస్సేజ్ ఇస్తారు. ఎక్కడి నుండి, ఏ గ్రామ పంచాయితీ నుండి అనేది వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా పంచాయితీ రాజ్ కమీషన్ వారికి కూడా మూడు నెలలకొకసారి మా డిపార్టుమెంట్ నుండి ఏ జిల్లాలో నుండి ఎంత కలెక్ట్ చేశామనే వివరాలు కూడా తెలుపుతాము. దానిని అనుసరించి పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్

వాళ్లు ఆ విధంగా గ్రామ పంచాయితీలకు, జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు కేటాయించడం జరుగుతుంది. తరువాత ఎక్కడైతే మైనింగ్ లీజులు వున్నవారు, ఇస్తున్న ఏరియా కంటే ఎక్కువ చేస్తున్నారని అంటున్నారో దాని మీద మాత్రం ప్రత్యేకంగా పుంగనూరు, మదనపల్లి, పెద్దపంజరి మండలాలకు సంబంధించి గ్రానైట్ లీజుల విషయంలో మాత్రం ఇమిడియట్‌గా ఎంక్వయిరీ చేసి, ఆ విధంగా లీజు ఇచ్చిన పరిధుల కంటే ఎక్కువ చేస్తే మాత్రం చట్ట పరిధిలో తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

శ్రీ యం. మాణిక్‌రావు : సార్, ఇప్పుడు కాదు 1994 నుండీ ప్రతి క్వారీ నుండి వసూలు చేసిన రెవిన్యూ పంచాయితీ రాజ్‌కి వెళ్లిందంటే లింగంలో శంఖు పోసినట్లు అవి రానే రావు. ఆ పైసా పంచాయతీ రాజ్‌కు పోయిందంటే అది రానే రాదు. డైరెక్ట్‌గా ఆలోచించి స్పష్టంగా ఎవరి డబ్బు వారికి డైరెక్ట్‌గా ఇసేస్తే బాగుంటుంది గానీ, ఈ పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు మీద ఎవరికీ నమ్మకం లేదు. (ఇం).......... ఎన్నో సంవత్సరాల నుంచి ఇలాగే జరుగుతుంది. జిల్లా పరిషత్తుకు పోతే జిల్లా పరిషత్తుకు రావు, పంచాయితీకి పోతే పంచాయితీ లోపటనే పోతుంది. ఎక్కడా రాదు. ఎటుపోతుందో ఎవరికీ తెలియడం లేదు. క్వొశ్చన్ వేస్తే వద్దు అన్నారు. ఎందుకు నేను బంద్ చేశానంటే, మొదట క్వారీయింగ్ ఇల్లీగల్, అందులో వచ్చే డబ్బు ఇల్లీగల్. మరలా పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుకు పోతే రానే రాదు. దానికేమైనా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు సభకు విన్నవించడం జరిగింది. 1994 వరకూ డైరెక్ట్‌గా లోకల్ బాడీస్‌కు ఇచ్చేవారము. 1994 అకౌంటెంట్ జనరల్ గారు అబ్జెక్షన్ చెప్పారు కాబట్టి త్రూ ఇలా పంపించడం జరుగుతుంది. కాని ఎక్కడైనా ఇల్లీగల్ మైనింగ్ జరిగితే, గౌరవ సభ్యులందరూ ఇక్కడ వున్నారు. వాళ్ల,వాళ్ల ఏరియాలలో పలానా ఇల్లీగల్ మైనింగ్ జరుగుతుందని చెబితే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. కాని జనరల్‌గా రెవిన్యూ కలెక్షన్ అంతా టోటల్‌గా లోకల్ బాడీస్‌కు వస్తుందని అనుకుంటాము. కాని ఓన్లీ మైనింగ్ మినరల్‌కు సంబంధించిన అమౌంట్ మాత్రం లోకల్ బాడీస్‌కి వస్తుంది. ఉదాహరణకు పోయిన సంవత్సరములో రు. 1300 కోట్లు రెవిన్యూ కలెక్ట్ చేస్తే, మైనింగ్‌కు సంబంధించి మాత్రం రు. 600 కోట్ల రెవిన్యూ లోకల్ బాడీస్‌కు రావడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లు పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వారు మేమిచ్చిన వివరాల ప్రకారం అక్కడ వున్న లోకల్ బాడీస్‌కు అలాట్ చేయవలసిన అవసరం వుంటుంది. ఆ విషయాన్ని పంచాయితీ రాజ్ మినిష్టరు గారిని అడిగితే తప్పకుండా జిల్లాల వారీగా వారు ఆన్సర్ కూడా ఇస్తారు.

ఉ.11.10

## కళ్యాణదుర్గంలో ప్రాథమిక పాఠశాలలకు పక్కా భవనాలు

ప్రశ్న నెం.25(394)

Smt. M.Lakshmi Devi - Will the minister for School Education be pleased to state:

a) The number of Elementary Schools functioning in pucca buildings/rented buildings in all the six mandals of Kalyanadurg Constituency, Ananthapur District;
b) Whether there is any proposal to construct pucca school buildings in Kalyanadurg Constituency ; and
c) if so, the details thereof.

**MINISTER FOR SCHOOL EDUCATION (SRI DAMODAR RAJANARSIMHA):**

a) In Kalyandurg constituency 294 are elementary schools functioning. Out of which, 289 schools are having pucca buildings. One school is running in rented building and 4 schools are buildings less schools running in Gram Panchayat /DT Buildings.

(b)&(c) Yes, Sir. During 2006-07, 163 works are sanctioned to provide additional classrooms and during 2007-08, 28 class rooms sanctioned and buildings for 5 schools, running in rented and rent free buildings will be taken up during 2007-08.

శ్రీమతి ఎం .లక్ష్మీదేవిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ నాలుగు పాఠశాలలకు భవనాలు లేవని అన్నారు. ఇవి గ్రామ పంచాయతీ/ఆర్‌డిటి భవనాలలో నడుస్తున్నాయి. వారు ఎప్పుడు ఖాళీ చేయమంటే అప్పుడు ఖాళీ చేయాలి. కాబట్టి నేను మనవి చేసేదేమంటే ఆ పాఠశాలలకు పక్కా భవనాలు కట్టించాలి. అన్నింటికి పక్కా భవనాలు కట్టిస్తామని మంత్రిగారు చెబుతున్నందుకు చాలా సంతోషం. 289 పాఠశాలలకు పక్కా భవనాలు కట్టామని చెబుతున్నారు. కానీ వీటిలో వేటికి కూడా కాంపౌండ్ వాల్స్, శానిటేషన్ లేకపోవడంతో విద్యార్థులు చాలా బాధలు పడుతున్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా నేను ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలు చెప్పిన విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. వీటి గురించి కూడా మంత్రిగారు ఆలోచన చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ దామోదర రాజనర్సింహః అధ్యక్షా, కాంపౌండ్ వాల్స్ సమస్య, మరుగుదొడ్ల సమస్య, త్రాగునీటి సమస్య కేవలం అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గానికే పరిమితం కాదు. యావత్ రాష్ట్రంలో ఈ సమస్య ఉన్నది. ఖచ్చితంగా అంచెలంచెలుగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లు అవన్నీ కూడా కేవలం అనంతపురం జిల్లాకు, కళ్యాణదుర్గం నియోజకవర్గానికే కాకుండా యావత్ రాష్ట్రంలో చేపట్టబడుతుందని సభకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Question No. 26 is postponed at the request of the Ministe

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మీరు ఇటువైపు చూడడంలేదు.

ఛైర్మన్ః నేను ఎక్కువ అటువైపే చూస్తున్నాను.

## పరకాలలో ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంపుదల

ప్రశ్న నెం.27 (310)

శ్రీమతి పుల్లా పద్మావతి – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలు గల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం వుందన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయమై, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ వనమా వెంకటేశ్వరరావు):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పుల్లా పద్మావతి: అధ్యక్షా, పరకాల నియోజకవర్గం చాలా వెనుకబడ్డ ప్రాంతం. ఈ ప్రాంతానికి ఉన్న ఏకైక ఆసుపత్రి ఇది. ఆరు మండలాలకు నేరుగా, పదమూడు మండలాలకు పరోక్షంగా సేవలందిస్తున్న ఆసుపత్రి. ఈ ఆసుపత్రిలో దగ్గర దగ్గర బయటిరోగులు రోజుకు ఆరు వందల నుంచి ఏడు వందలవరకు వస్తుంటారు. మూడు, నాలుగు లక్షల జనాభాకు ఈ ఆసుపత్రియే ఆధారం. ఈ ఆసుపత్రి ప్రాధాన్యత ఏమంటే పరకాలలోనే సుమారు 17 క్లినిక్స్ ఉన్నాయి. అక్కడ నెలకు, రెండు నెలలకు సరైన వైద్యం అందక రోగులు చనిపోతున్నారు. నేను ఆ ఫోటోలు కూడా తీసుకొచ్చాను. ప్రస్తుతం ఆ ఆసుపత్రి కూలిపోయే పరిస్థితిలో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయానా డాక్టరు. వారితోబాటు, మీరు, నేను కలిసి ప్రయత్నం చేస్తే కనీసం వంద పడకల ఆసుపత్రిగా కాకపోయినా కనీసం యాభై పడకల ఆసుపత్రిగానైనా పెంచితే ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ఉపయోగంగా ఉంటుంది. ఈ ప్రాంతం ఎక్కువగా నిరుపేదలున్న వెనుకబడ్డ ప్రాంతం. కాబట్టి దయచేసి ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: అధ్యక్షా, పరకాలలో ప్రస్తుతం ముప్పై పడకల ఆసుపత్రి ఉంది. వంద పడకల ఆసుపత్రిగా పెంచడానికి మాకు ప్రతిపాదనలు రాలేదు. కానీ పరిశీలనకోసం కమీషనర్‌గారిని పంపిస్తాను. అయినప్పటికీ కూడా గౌరవసభ్యులు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకొని వారు చెప్పినవి తప్పకుండా పరిశీలన చేస్తామని, పరిశీలనకు వచ్చిన సమయంలో తప్పకుండా ఈ విషయాన్ని ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో ఎస్.ఇ.జడ్‌లు

ప్రశ్న నెం. 28 (295)

Sri Dadi Veerabhadra Rao, Palle RAghunatha Reddy and Kapilavai Dileep Kumar - Will the Minister for Major Industries be pleased to state :

a) the total number of SEZs hat have been permitted in the State;
b) the total extent of land that has been allocated for the same ; and
c) the number of SEZs in which the constructrion of industries has been started along with the number of such industries?

**MIN ISTER FOR MAJOR INDUSTRIES 9 SMT. J. GITA REDDY):**

a) 45 Special Economic ones have been notified so far in Andhra Pradesh.
b) The notified Special Economic Zones cover an extent of 17,031 acres.
c) 27 Industries have started construction in 13 Special Economic Zones. The details are placed on the table of thel House.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం): అధ్యక్షా, పదిహేడు వేల ఎకరాలలో ప్రభుత్వ భూములు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి. ఎస్‌ఈజడ్‌ల నిమిత్తం రైతులనుంచి ఎంత భూమిని సేకరించారు? ఎంత భూమిని

ఎస్ఈజడ్‌లకోసం కేటాయించడం జరిగింది? ఇంతవరకు కేటాయించిన భూమిలో ఇంకా ప్రారంభించని పరిశ్రమలకు ఇచ్చిన భూమిని గడువు పూర్తయిన తరువాత, విధించిన నియమ నిబంధనలు పాటించని వారికి కేటాయింపు రద్దు చేయడానికి ఏమైనా నోటీసులు ఇవ్వడం జరిగిందా? అటువంటివాటిమీద ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? ఇప్పుడు కూడా కొన్ని ఎస్ఈజడ్‌లకోసం ప్రాసెస్ చేయడం జరుగుతుంది.

ఉదాహరణకు విశాఖపట్నం జిల్లాలోని మాకవరపుపాలెంలో సుమారు రెండు వేల ఎకరాల రైతుల భూమిని ఎస్ఈజడ్‌లకోసం కేటాయించడం జరిగింది. దానిమీద రైతులు ఆందోళన చేస్తున్నారు. ఎస్ఈజడ్‌లకోసం భూమి సేకరణ గురించి ఏ విధంగా భూములను సేకరించాలో భారత ప్రభుత్వం కొన్ని మార్గదర్శక సూత్రాలను విడుదల చేసింది. ఉదాహరణకు భూమికి భూమి ఇవ్వాలని నిర్దేశించింది. భూ సేకరణ విషయంలో సవరించిన భారత ప్రభుత్వ పాలసీ అమలుచేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జె.గీతారెడ్డిః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు జవాబు చెబుతున్నాను. మేం పట్టా భూమిని మెట్టభూమిని అందులోనూ ఎక్కువగా సేకరించాం. అది 11298 ఎకరాలు. నీటిపారుదల సౌకర్యం ఉన్న భూమి ఒక పంట మాత్రమే పండే భూమి 1223 ఎకరాలు. ఒక పంట మాత్రమే పండించే మెట్ట భూమి 600 ఎకరాలు. మొత్తం కలిపి 13121 ఎకరాల పట్టా భూమి తీసుకున్నాం. ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి 1114 ఎకరాలు, పోరంబోకు భూమి 2796 ఎకరాలు తీసుకున్నాం. మొత్తం భూమి 3910 ఎకరాలు. ప్రభుత్వ భూమి, రైతులనుంచి సేకరించిన భూమి కలిపి 17031 ఎకరాలు సేకరించాం. దీనితోబాటు మీకొక అదనపు సమాచారం కూడా అందజేయాలనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం పంటలు పండే భూమి దాదాపు 312 లక్షల ఎకరాలు. ఈ భూమిలో ఇంతవరకు సేకరించినది పదిహేడు వేల ఎకరాలు మాత్రమే. మొత్తం 312 లక్షల ఎకరాల్లో ఇప్పుడు ఎస్ఈజడ్‌లకోసం తీసుకొన్న భూమి పదిహేడు వేల ఎకరాలు అంటే మొత్తం భూమిలో సేకరించిన భూమి 0.05 శాతం మాత్రమే. I don't know whether it is time to talk about it. But, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణగారు విశాఖపట్నంలో ఒక ప్రకటనచేశారు. ఆయన ఛీఫ్ మినిస్టర్‌గారి గురించి చాలా తప్పుగా మాట్లాడారు. How can he claim? లక్ష ఎకరాలు తీసుకొన్నామని వారు ఆరోపిస్తున్నారు. తీసుకొన్న భూమి మొత్తం భూమిలో ఒక్క శాతం కూడా లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ సభలో లేని వ్యక్తులగురించి మంత్రిగారు మాట్లాడుతున్నారు. They cannot defend themselves. We are here to defend them .provided they give notice. ఇట్లా వేగ్‌గా చేశారంటే మేం కూడా ప్రత్యారోపణలు చేయవలసి వస్తుంది. ఇక్కడ ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయవద్దు. ఈ సభలో మమ్మల్ని అన్నప్పుడు కూర్చుంటున్నాం. To set right the House and to run this House అందుకుని ఆరోపణలు వదు . గీతారెడ్డిగారంటే నాకు గౌరవముంది. కానీ అవసరానికి మించి మాట్లాడుతుంటే మేం ఇక్కడ నిశ్శబ్దంగా కూర్చోలేము. We have to protect our interest.. You are for privatization but we are not. You are for SEZ. We are not for it. We will appreciate the development. If anything goes wrong, I am ready to apologize. This is a serious objection.

CHAIRMAN: I got your point.

SRI PUVVADA NAGESWARA RAO: I am sitting here observing things, not that I cannot answer.
ఉ 11. 20

రెండవదిగా వారు ఏమడిగారంటే ఒక వేళ వారు మొదలు పెట్టకపోతే లిఖిత పూర్వకముగా తీసుకుంటారా. వాళ్లకు ఇచ్చినటువంటి సమయము వాళ్లకు ఉంటుంది. మేము ఇచ్చినటువంటి 45 నోటిఫైడ్ ఎస్.ఇ.జడ్‌లు మొన్న జూన్‌లోనే వాళ్లకు మంజూరు అయ్యాయి. We have to give them 2 years for construction and in the 3rd year they have to be operational. ఆ మూడు సంవత్సరాలలో వారు చేసుకోకపోతే తప్పని సరిగా తిరిగి తీసుకుంటామని వారికి చెప్పడం జరిగింది. మరి అలాగే మీరు విశాఖపట్టణం గురించి అడుగుతున్నారు, అది ముఖ్యంగా అల్యూమినియం ప్రాజెక్టు. ఎస్.ఇ.జడ్ కాదు. If you have any information please pass it, I shall certainly check it out. You know very well that the SEZ Act was passed in 2005 and the policy Rules were framed in 2006.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇది కూడా ఎస్.ఇ.జడ్ గా కన్వెర్టు చేయబడింది. నోటిఫికేషన్ కూడా అలాగే ఇచ్చారు.

డా. జె. గీతా రెడ్డి : కానీ అది కన్వెర్టు కాలేదు. మాకున్న సమాచారం ప్రకారం అది అవ్వలేదు. మన దగ్గర 25 వచ్చాయి, వాటిలో కొన్ని ఏప్రిల్ ముందు వచ్చాయి, తరువాత జూన్‌లో కొన్ని వచ్చాయి. We have to give time for them to be operational. ఆ తరువాత మధ్యలో వారు చేయకపోతే తప్పనిసరిగా మేము భూమిని వెనక్కు తీసుకుంటాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మినిష్టరు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 1223 ఎకరాలు మరియు 600 ఎకరాలు కలుపుకొని ప్రైవేట్ భూములను సేకరించడం జరిగిందని చెప్పారు. కానీ అది కరెక్టు విషయం కాదు. మినిష్టరు గారు పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే అచ్యుతాపురం ఏరియాలోనే సుమారుగా 6 వేల ఎకరాల ప్రైవేటు భూములను సేకరించడం జరిగింది. అందుచేత తమరు మరొక్కసారి ~~ఈ~~ ప్రైవేటు భూముల గురించి చెకప్ చేయించి, వెరిఫై చేయించాలని కోరుతున్నాను. ఇక్కడ ప్రస్తుతం ఎస్.ఇ.జడ్‌ల గురించి భూములు ఏవైతే సేకరిస్తున్నారో, ప్రాసెస్‌లో వున్నటువంటి అన్నింటికీ కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచ్చిన మార్గదర్శకాలను అమలుపరచవలసిందిగా మీ డిపార్టుమెంటు నుంచి రెవిన్యూ డిపార్టుమెంటుకి మీరు ఆదేశాలు ఏమైనా జారీ చేస్తారా?

MR. CHAIRMAN : I am not allowing anybody except signatories.

డా. జె. గీతా రెడ్డి : You want to know whether...... ప్రాసెస్‌లో వున్నటువంటి ఎస్.ఇ.జడ్‌లకు ఇక్కడ వుండవలసినటువంటి కండిషన్సు ఉండనే వున్నాయి కదా, కండిషన్సు ఎలాగూ వుంటాయి. వారు ఎందుకు పాటించరు?

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇప్పుడు ప్రాసెస్‌లో ఉన్నవి, ఇప్పుడే మొదలు పెట్టినవి, పూర్తి కాకుండా ప్రాసెస్‌లో వున్న వాటికి సంబంధించి ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి గైడ్‌లైన్స్ వచ్చేశాయి. ఆ గైడ్‌లైన్స్‌ను అమలుపరచాలని మీరు సూచనలు ఇంకా ఇవ్వలేదు. ఇకనైనా ఇస్తారా ?

డా. జె. గీతా రెడ్డి ః కేంద్ర వాణిజ్య శాఖ నుంచి వారన్నట్లుగా మాకు గైడ్‌లైన్స్ వచ్చాయి. ఫ్రెష్ ప్రపోజల్స్‌లో కూడా తప్పనిసరిగా గైడ్‌లైన్స్ ఫాలో అవ్వాలని మాత్రం రెవిన్యూ శాఖకు సూచనలు ఇస్తున్నాము.

MR. CHAIRMAN : Palle Raghunadha Reddy garu only one question. I am allowing only first supplementary. ……

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్న . ఎటువంటి పరిస్థితులలో కూడ......

MR. CHAIRMAN : There is no time. Don't insist on like this. Put your question, Don't waste time.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఓడిసి, అమ్మడుగూరు మండలాల్లో సైన్సు సిటీ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వానికి, జురాన్ ఇంటర్నేషనల్‌కు మధ్య ఒప్పందము జరిగింది. ఆ ఒప్పందములోని, ఒడంబడికలోని విషయాలు బయటకు చెప్పాలి. ఎన్ని వేల ఎకరాలు ఆక్రమిస్తున్నారు? ఎన్ని లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు? ఎంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు? ఈ మధ్యనే ఎకరాకు లక్షా యాభై వేలు ప్రకటించారు. అదే అసైన్డ్ లాండ్‌కు అయితే డెబ్బై అయిదు వేలు ఇచ్చారు. ఇది చాలా అన్యాయము. పక్కనే వున్నటువంటి సత్యవేడులో దాదాపు ఎకరాకు మూడు లక్షల రూపాయలు ఇస్తున్నారు. రాయదుర్గం, తూముకూరు లైన్‌లో భూసేకరణకు 4 లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఎంతో వెనుకబడ్డ నల్లమడకు మాత్రం లక్షా ఇరవై వేలు ఇవ్వడం ఏ మాత్రం భావ్యం కాదు. దాన్ని పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వం చేస్తున్నదా ? అదే జిల్లాలో తూముకుంటలో 350 ఎకరాల విస్తీర్ణములో న్యూగీస్ ప్రాపర్టీస్ టెక్స్‌టైల్స్ అపెరల్ పార్క్ కోసం 350 ఎకరాలు కేటాయించడం జరిగింది. రస్యం ప్రాపర్టీస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు 2500 ఎకరాలు ఇదే మండలంలో కేటాయించారు. వీటిలో ప్రభుత్వం ఎంత భూములు సేకరించింది? అదే విధంగా ఎంతమందికి ఉపాధి కల్పిస్తారు? ఎప్పటిలోగా పని ప్రారంభమవుతుంది?

MR. CHAIRMAN : Raghunath Reddy garu, you always come with sheets of notes, your sheets are for discussion not for questions. It is already 11.30. You have to accommodate other Members also. You come with hundred questions how is it possible?

శ్రీ కె. దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR. CHAIRMAN : How many questions you will put. Already I have allowed you to put question.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః ప్రశ్నలు అడగవద్దంటే మేము అడగము అధ్యక్షా ....

MR. CHAIRMAN : Don't ask. I have already allowed you. Beyond that I am not allowing you. Mr. Seetha Ramaiah, you allow other Members also. I am not allowing you. I will stick to this.
ఉ.11.30

శ్రీ దిలీప్ కుమార్(వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, మీ ద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నాను. ఇప్పుడు ఈ ఎస్.ఇ.జడ్‌లు అనేవి ముఖ్యంగా హైదరాబాదు, రంగారెడ్డి .....

మిష్టర్ ఛైర్మన్ : ఈ విధంగా మీరు మొండికేస్తే బాగుండదండి. That is why I won't touch you. I am not allowing. I am very strict. Every time you come with full sheet of supplementaries, You want to occupy the whole one hour for you. This one hour is not only for you, it is for other Members also. You don't enter into arguments with me. Please resume your seat.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, మీ ద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నాను. ఈ ఎస్.ఇ.జడ్‌లకు సంబంధించి ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల్లో కూడా ప్రతిపాదనలు ఏమైనా మీ దగ్గర వున్నాయా? ఎందుకంటే ఎక్కువ భాగం ఎస్.ఇ.జడ్‌లు హైదరాబాదు రంగారెడ్డి జిల్లాలోనే ఏర్పాటు చేస్తున్నట్లు కనపడుతోంది. ఎందుకంటే ఈ ఎస్.ఇ.జడ్‌లనేవి పారిశ్రామికీకరణకు దారి తీస్తాయి కాబట్టి ఇండస్ట్రియల్ ఏరియాలైన హైదరాబాదు మరియు రంగారెడ్డి జిల్లాలు కాకుండా ఇతర వెనుకబడ్డ జిల్లాల్లో కూడా ఎస్.ఇ.జడ్‌లకు ప్రతిపాదనలు ఏమైనా మీదగ్గర వున్నాయా ? ఇంతకు ముందే ఇచ్చిని ఎస్.ఇ.జడ్ లోపల లక్షల కొద్ది ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి అని అంటున్నారు, కాని దాని గ్రౌండ్ రియాలిటీ మీ దృష్టికి వచ్చిందో లేదో నాకు తెలియదు. అక్కడ లేబర్సు కి కొందరికైతే నెలకు 700 రూపాయలు మాత్రమే ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ లేబర్ జరుగుతూ వుంది. 7 వందల, వెయ్యి రూపాయలతో జీతంతో ఎవరైనా బ్రతుకగలుగుతారా ఈ రోజుల్లో . ఎస్.ఇ.జడ్‌లలో అన్నిట్లో కూడా లేబర్ లాస్ ఫ్రాడ్ చేస్తూ వున్నారు . దీనిని చెక్ చేయడానికి మీ దగ్గర మెకానిజం ఏమైనా వుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుతా వున్నా? సార్.

డా. జె.గీతారెడ్డి: పల్లె రఘునాథ రెడ్డి గారు he has asked about Anantapur జిల్లా. సొంత జిల్లా కాబట్టి ODC గురించి అడిగారు. I think సబ్జెక్ట్ గురించి తెలుసుకొని ప్రశ్న వేస్తే I will be happy to answer. I am very keen to answer also . It is not an SEZ. ODC Science City is not an SEZ, It is totally a private acquisition. We are not playing role their at all. Let me correct it. Rassai is also totally a private company. It has not been given the status of an SEZ yet. వాళ్లు ప్రైవేటు ఎక్విజిషన్‌లో పోతున్నారు. Neogenకి atleast APIIC connection వుంది, ఇంకా it has not been notified as SEZ. అవన్నీ ఎస్.ఇ.జెడ్ కాకముందే వాటి గురించి మాట్లాడమంటే it is not easy for us. That is answer to him. Where as దిలీప్ కుమార్ గారు ఏమంటున్నారంటే ఎస్.ఇ.జెడ్ అన్నీ చాలా వరకు ఈ రంగారెడ్డి, హైదరాబాద్ లలో వున్నదనడంలో మీ ద్వారా దిలీప్ కుమార్ గారిని చెప్పదలుసుకున్నదేమిటంటే 15 జిల్లాలలో ఈ ఎస్.ఇ.జెడ్ వున్నాయండి. ఏఏ జిల్లాలలో ఈ ఎస్.ఇ.జెడ్ లు ఉన్నాయే లిస్ట్ కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. నల్లగొండ, ఖమ్మం ఇంకా కవర్ కాలేదు కాని 15 జిల్లాలలో ఇంతకు ముందే ఎస్.ఇ.జెడ్ లు వున్నాయి. వెనుకబడిన జిల్లాలలో కూడా ఈ ఎస్.ఇ.జెడ్‌లు తెచ్చే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం వుంది. అలాగే మీరు అనేది ఏమిటంటే రెమ్యునరేషన్, సెలరీస్ సరిగా ఇవ్వడం లేదని. ట్రైనింగ్ పీరియడ్‌లో రు.700 నుంచి రు.15 వందల వరకు ఇస్తూ వుండవచ్చు. మీరు ఏ ఎస్.ఇ.జెడ్ గురించి మాట్లాడుతున్నారో ప్రత్యేకంగా ఏ ప్రాంతంలో జరుగుతున్నది చెప్పినట్లయితే I will take it to their notice and make sure that we can do something about it. నా వరకు తెలిసిందేమిటంటే for example, if you are quoting about the gems and jewellery వాళ్లు 7 వందలతో ట్రైనింగ్

ప్రారంభించి 15 వందల వరకు ఇచ్చి ఆ తరువాత సేలరీస్ 3 నుండి 4 వేల వరకు ఇస్తున్నారు. ప్రత్యేకంగా ఏ ప్రాంతంలో జరుగుతున్నది చెప్పినట్లయితే we will take action in that matter.

MR. CHAIRMAN : Kamalakar garu, you are not a signatory why are you insisting?

## ఆర్.ఎం.పి. వైద్యుల సేవలను ఉపయోగించుట

ప్రశ్న నెం.29 (294)

శ్రీ జి.తిప్పేస్వామి – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని గ్రామాలలో డాక్టర్ల తీవ్ర కొరత ఉందన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఆయితే, ఆర్ఎంపి లను గుర్తించి, వారి సేవలను వినియోగించే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ సాంబాని చంద్రశేఖర్) :**

(అ) అవునండీ.

(ఆ) లేదండీ. ఆర్ఎంపి లు సివిల్ అసిస్టెంట్ సర్జను /మెడికల్ ఆఫీసర్ పదవులకు అర్హులు కారు.

శ్రీ జి.తిప్పేస్వామి: మంత్రిగారు ఒప్పుకున్నారు, గ్రామాలలో వైద్యుల కొరత తీవ్రంగా వుందని. ఈ సందర్భంలో నేను చెప్పేదేమిటంటే, రాష్ట్రంలో లక్ష్యా 20 వేల మంది ఆర్ఎంపి డాక్టర్లు వున్నారు. 1974 వరకు చాలా మంది ఆర్ఎంపి డాక్టర్లకు రికగ్నిషన్ చేసి తరువాత రద్దు చేసింది. ఈ రోజు మండలానికి వందమంది వున్నారు. ఇటువంటి సందర్భంలో క్వాలిఫైడ్ ఎం.బి.బి.యస్, యం.యస్ డాక్టర్లు రావడం లేదు. ఈ లక్ష్యా 20 వేల మందికి ఒక టెస్ట్ అనేది పెట్టి ప్రభుత్వం వారికి రికగ్నిషన్ సర్టిఫికెట్ ఇస్తే ప్రజలకు ఉపయేగ పడేలా చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : మంత్రిగారు.

శ్రీ గిడుగు రుద్రరాజు: సార్ ఆర్.ఎం.పి డాక్టర్లను ఆరోగ్య కార్యకర్తలుగా ప్రభుత్వం గుర్తించే అవకాశం ఏమైనా వుందా? వుంటే దానికి సంబంధించి ప్రొసిజర్ ఏమిటి? వారిగి ఏమైనా స్క్రీనింగ్ టెస్ట్ పెట్టి వాళందరిని కూడా గ్రామీణ స్థాయిలో మండలానికి ఒక పి.యస్.సి వుంది. చాలా గ్రామాలలో వైద్యం అందుబాటులో ఉండని పరిస్థితి వాస్తవము. ఆర్.ఎం.పి. పి.ఎమ్.పి డాక్టర్లు ప్రజలకు అందుబాటులో వుండి వైద్యం చేస్తారు. ఎయిడ్స్ మరియు, ప్రభుత్వం చేసే మెడికల్ అవేర్‌నెస్ కాంప్స్ మొదలైన వాటిలో వీరిని ఆరోగ్య కార్యకర్తలుగా వాడుకోవాలని నా సూచన. దీని మంత్రిగారిని స్పందించమని కోరుతున్నాను.

శ్రీ సాంబాని చంద్ర శేఖర్: అధ్యక్షా, ఆర్.ఎం.పి లను పి.హెచ్.సిలలో డాక్టర్‌లనుగా నిర్ణయించడం జరగదు. కారణమేమంటే మెడిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆర్.ఎం.పిలను రికగ్‌నైజ్ చేయలేదు గనుక. మినిమంమ్ క్వాలిఫికేషన్ పి.హెచ్.సిలలో పని చేయడానికి ఎం.బి.బి.యస్‌గా నిర్ణయించి డాక్టర్‌లుగా నియమించడం జరుగుతుంది. గ్రామాలలో ఆర్.ఎం.పిలు ప్రజలకు సేవ చేస్తున్నారు, వేరే విధంగా వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రభుత్వానికి అభ్యతరం లేదు.

శ్రీ జి.తిప్పేస్వామి: ఆర్.ఎం.పి లను పి.హెచ్.సిలలో నియమించమని అడగడం లేదు అధ్యక్షా, వారికి స్క్రీన్ టెస్ట్ పెట్టి పాసైన వారికి మాత్రమే ఆర్.ఎం.పి డాక్టర్లులుగా గుర్తించి ప్రభుత్వం తరుపున రికగ్నిషన్ సర్టిఫికేట్ ఇస్తే వారి పై ఏవిధమైన దాడులు జరగకుండా బాగుంటుంది. తద్వారా గ్రామాలలో వైద్య సేవలు మెరుగు పడే అవకాశం ఉంటుంది.

శ్రీ రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) గత 30, 40 సంవత్సరాలుగా ఈ అంశం పెండింగ్‌లో వుంది అధ్యక్షా, వాస్తవమైన విషయం అందరికి కూడా తెలుసు ఎందుకంటే మనలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చినటువంటి వారము. గ్రామీణ ప్రాంతాలు గాని పట్టణ ప్రాంతాలలోని మురికి వాడలలో గాని ఆర్.ఎం.పి డాక్టర్లు వైద్యం చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. ప్రజలు వారి మీద ఆధారపడి వైద్యం చేయించుకొనే పరిస్థితి ఉన్నమాట నూటికి నూరు శాతం వాస్తవం. ప్రభుత్వం ఈ మధ్య ఆసుపత్రులకు సంబంధించిన నియంత్రణ చేసేటువంటి జి.ఒ.135 ఇచ్చారు. ఇప్పుడు వెటర్‌నరీకి సంబంధించినటువంటిది వెటర్‌నరీ డాక్టర్లు క్వాలిఫైడ్ డాక్టర్లు లేకపోతే వారి స్థానములో వెటర్‌నర్ అసిస్టెంట్స్ అనే పేరుతోటి ఇంటర్‌మీడియట్ చదివిన వారు ఆరు మాసములు ట్రైనింగ్ పొందిన వారిని వెటర్‌న రీ అసిస్టెంట్ గా నియమించుకొని వారిని ఉపయోగించుకొనే పరిస్థితి వుంది అధ్యక్షా. వీరి అందరికీ కూడా కొంత కాలం 5 సంవత్సరాలు 10 సంవత్సరాలు ప్రైవేటు డాక్టర్ల దగ్గర పని చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. గనుక ప్రభుత్వం క్వాలిఫైడ్ టెస్ట్ పెట్టి గుర్తించమని, మంత్రిగారు చెప్పారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకారం ఎం.బి.బి.యస్ పూర్తి చేసిన వాళ్లే డాక్టర్లుగా నియమించడానికి అర్హులని. మేము డాక్టర్లగా గుర్తించమని మేము అడగడం లేదు అధ్యక్షా, వారికి ఏదైనా ప్రభుత్వం తరపున రికగ్‌నిషన్ ఇవ్వమని కోరుతున్నాము. ప్రభుత్వం తరపున బడ్జెట్ పరంగా నయాపైస ఇవ్వవలసిన అవసరం లేదు. వారిసేవలను ప్రజలు ఉపయోగించుకొంటున్నారు ప్రభుత్వం కూడా ఉపయోగించుకోవాలని ఆ దిశగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ విటాపు బాల సుబ్రమణ్యాం: అధ్యక్షా, ఇది ఆర్ఎంపిలకు సంబంధించిన సమస్య కాదు. వైద్యం చేస్తే ఎంబిబిఎస్ డాక్టర్ చేయాలి లేకపోతే వైద్యం లేకుండా ఉండాలి అనే పరిస్థితికి మన గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ దిగజారింది. ప్రపంచంలో అరోగ్యం విషయంలో మోడల్‌గా వుండే చైనా కాని బ్రిజల్ కాని ఆరోగ్య కార్యకర్తలను పెద్దఎత్తున రిక్రూట్ చేసుకొని బేర్‌ఫుడ్ డాక్టర్సుగా వాడుకోవడంవల్ల ఇప్పటివరకు ప్రపంచంలో మంచి ఆరోగ్య వ్యవస్థ ఏర్పడింది. మధ్యంతర ఆరోగ్య వ్యవస్థని గ్రామ ప్రాంతాలలో ఏ విధంగా మీరు నిర్మిస్తారు.

చైర్మన్: ఈ సబ్జెక్టు బిఎసిలో నిర్ణయించి చర్చకు పెట్టాము కదా?

MR. CHAIRMAN : Members should follow the procedure. I should not remind them always.

SRI K. BAPI RAJU : I have represented this matter in 1978 in the Assembly with 256 MLA signatories. Gouthu Lachanna was also there. I have requested to consider it as a special case.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, ఈరోజు పత్రికల్లో వచ్చినటువటువంటి అంశాన్ని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నదానిని మాత్రమే డెవలప్ చేయాలి. అందరు డాక్టర్సును పెట్టాలి. భవిష్యత్తులో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందా? ఇది నిజమా? రెండు సంవత్సరాల మెడికల్ కోర్సును ప్రవేశపెట్టాలని ఒక అభిప్రాయాన్ని ఎఐఆర్ ద్వారా తెలియవచ్చింది. అంటే గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్సు కొరత ఉన్న నేపధ్యంలో 4 సంవత్సరాల కోర్సు కాకుండా రెండు సంవత్సరాల కోర్సు, అలాంటి వారు గ్రామీణ ప్రాంతాలలో నియమించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వున్నదా?

శ్రీ ఎస్.చంద్రశేఖర్: అధ్యక్షా, చాలా మంది సభ్యులు తెలియచేసినట్లు ఆర్ఎంపి సర్వీసెస్ ఉపయోగించుకోడానికి ప్రభుత్వానికి పెద్ద అభ్యంత రం లేకపోయినప్పటికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దానిని గుర్తించాల్సి వుంది. సీరియస్‌గా తీసుకొని పరిశీలిస్తామని సభకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. కొత్త పిహెచ్‌సిలను ఎన్‌కరేజ్ చేయమని మాట చెప్పారు, ఈ ప్రశ్నకు రిలెవెంటు కాదు ఇది. అయినప్పటికి ఉన్న పిహెచ్‌సిలను స్ట్రెంథన్ చేయడం ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నదని విషయాన్ని మనవిచేస్తున్నాను.

## సింహాచలం దేవస్థానం భూముల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం .30 (372)

సర్వశ్రీ వెంకట శివారెడ్డి ముండ్ల (కడప, అనంతపురం, కర్నూలు) దాడి వీరభద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప,(తూర్పు గోదావరి) మల్లుల లక్ష్మీనారాయణ (వెస్ట్ గోదావరి) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సింహాచలం దేవస్థానం భూములను మార్కెటు ధరకు క్రమబద్ధీకరించే ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు కారణాలేమిటి?

ఇ) దేవస్థానం కోసం నిధులను సమీకరించేందుకు, క్రమబద్ధీకరణ ప్రక్రియను కొనసాగించాలని ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఈ) క్రమబద్ధీకరించదగిన భూ విస్తీర్ణం ఎంత? తద్వారా దేవస్థానానికి వచ్చే ఆదాయం ఎంత?

**దేవదాయ శాఖ మంత్రి (శ్రీ జె.రత్నాకర్‌రావు):**

అ) అవునండీ

ఆ) హైకోర్టు ఉత్తరువుల దృష్ట్యా, క్రమబద్ధీకరణ ప్రక్రియను నిలిపివేయడమయింది.

ఇ)    లేదండీ

ఈ)    ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: అధ్యక్షా, దేవస్థానం ల్యాండ్స్ రెగ్యులరైజ్ చేసి ఫండ్సు జనరేట్ చేయకపోతే దేవస్థానం పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. కాబట్టి హైకోర్టులో ఏ స్టేజిలో వున్నది. గవర్నమెంటు దానిపైన ఏమి చర్యలు తీసుకుంటుంది. తక్షణమే ఈ ఫండ్సు జనరేట్చేసి దేవస్థానం కాపాడవలసిందిగా వారికి తెలియచేసుకుంటున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, ఈ దేవస్థానానికి సంబంధించిన ప్రక్రియ ఇది చాలా చోట్ల అన్యాక్రాంతం కాకుండా కోర్టులో చాలా కేసులు పెండింగ్‌లోఉన్నాయి. ఈ కేసుల విషయాన్ని పర్యవేషన్ చేస్తున్నాము. వీలైనంత తొందరగా పరిష్కారం అయితే మిగతా కార్యక్రమం చేపడతాము. అట్లాగే సింహచలం దేవస్థానానికి సంబ ంధించిన భూమి విస్తరణ 11,202 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఉన్న 9069 ఎకరాలు మాత్రమే ఆదీనంలోవున్నది, కొంతమంది ఆక్రమణులు ఉన్నాయి. కొంతమందికి ప్రభుత్వం ఎలాట్ చేసింది, ఫారెస్టుకు ఇవ్వడం జరిగింది. రకరకాలుగా ఇవ్వడం జరిగింది. ఇది అంతా దాదాపు 5,6 వేల ఎకరాలు వున్నది. ప్రభుత్వానికి సంబంధించిన భూముల విషయంలో ఎవరికి అయినా ఇవ్వాలంటే ఓపెన్ ఆక్షన్‌కు పర్మిషన్ తీసుకుంటే ఓపెన్ ఆక్షన్‌కు పర్మిషన్ ఇస్తామని కోర్టు చెప్పడం జరిగింది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: అధ్య కా, వెయ్యి గజాలు లోపల రెగ్యులరైజ్ చేసే అవకాశం వున్నదా?

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, అటువంటి అవకాశం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, సుమారు 9 వేల ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వం తాలుకు ఎంక్రోచ్‌మెంటు ఫ్రీ ల్యాండ్ వున్నది. ఉన్నటువంటి దానిలో 500 ఎకరాలు ఎన్‌క్రోచ్‌మెంటు అయిపోయి నిర్మాణం అయిపోయినట్టి వాటికి తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేయకతప్పదు. దానికి మీ దగ్గర నుంచి పర్మిషన్ కూడా అడగడం జరిగింది. హైకోర్టు వారిని పర్మిషన్ అడగడానికి కొంచెము పర్యూచేసి అడ్వాన్సు పిటిషన్ పెట్టించి కన్‌స్ట్రక్షన్ అయిపోయిన కేసులు వెయ్యి గజాలు లోపల ఉన్నవాటికి అనుమతి తీసుకొని వాటిని రెగ్యులరైజ్ చేయడానికి తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ల్యాండ్ గ్రాబింగ్ చాలా ఎక్కువగా అక్కడ ఉన్నాయి. వాటిని రక్షించడం చాలా కష్టం , హైకోర్టు వారు చాలా స్పష్టంగా మీకు చెప్పడం జరిగింది. మిగిలిన భూమి ఓపెన్ ఆక్షన్ ద్వారా మీరు అమ్ముకోవచ్చు అని చెప్పడం వారు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. విలువైన భూమి నిజంగా ఆక్షన్ ద్వారా అమ్మితే సుమారుగా 50 వేల కోట్ల రూపాయలు రాబడి దేవస్థానానికి వస్తుంది, లేదా అంటే ఇవాళ మాఫియా గ్యాంగ్స్ చాలా ఎక్కువ అన్ని రకాలుగా, మీ ప్రభుత్వమే హైకోర్టు వారికి ఎఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. కాబట్టి వీటిని కాపాడడానికి స్పెషల్ ఆఫీసర్, ఐఎఎస్ క్యాడర్ అధికారిని అపాయింట్ చేయడానికి తగిన చర్య తీసుకుంటారా? చాలా పెద్ద పెద్ద వాళ్లు ఇన్‌వాల్వు అయి ల్యాండ్ కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వెయ్యి గజాలు లోపల ఉన్న వారికి పర్మిషన్ తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, హైకోర్టును పర్మిషన్ కోరినాము. వెయ్యిగజాలు లోపల ఉన్నవారికి ఇవ్వాళ ఇవ్వడం జరిగింది. మిగతా వాళ్లవి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. వాటి పర్మిషన్‌కు ప్రయత్నం చేస్తున్నాము. ఇంతవరకు స్వాధీనం చేసుకొన్న భూమి ఒకచోట 70 ఎకరాలు ఇంకొక చోట 20 ఎకరాలు, వారు చెప్పినట్టు 50 వేలకోట్లరూపాయలు కాదు ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం వుంది . హైకోర్టు పర్మిషన్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నది. కొంతమంది పెద్ద వాళ్లు అన్యాక్రాంతం చేసుకొని తోటలు కూడా పెట్టుకున్నారు, రకరకాలుగా ఉన్నటువంటి సమస్య, 10 మంది రిటైర్డు సైనిక ఉద్యోగులను తీసుకొని వీటి పరిరక్షణకు ప్రయత్నం చేస్తున్నాము. కాంపౌండ్ వాలు కూడా పెడతాము. భూమిని కాపాడుకొనేందుకు వీలైనంతవరకు ఓపెన్ ఆక్షన్ చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, 364 ఎకరాలు గవర్నమెంటు డిఫరెంటు ఆర్గనైజేషన్సుకు ల్యాండ్ ఎలాట్ చేయడం వాళ్లు ఇంతవరకు కాంపెన్‌జేషన్ పే చేయలేదు తగిన ప్రయత్నం చేయండి.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

MR. CHAIRMAN : All the papers are deemed to have been laid down on the Table of the House.

## సభా సమక్షమునందు ఉంచిన పత్రములు

**1. The 31st, 32nd, 33rd, 34th and 35th Annual Report and Accounts of the Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the years 1999-2000, 2000-2001, 2002-2003 and 2003-2004 :**

" A copy of the 31st, 32nd, 33rd, 34th and 35th Annual Report and Accounts of the Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the years 1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003 and 2003-2004 in compliance with Section 619-A (3) of the Companies Act, 1956 along with reasons for delay."

**2. The 32nd, Annual Reports and Accounts of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2004-2005 :**

" A copy in each of the 32nd, Annual Reports and Accounts of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2004-2005 in compliance with Section 619 - A (3) of the Companies Act, 1956. "

MR. CHAIRMAN: The House is adjourned for Tea Break for 15 minutes.

(Then the House adjourned at 11.49 AM for Tea Break for 15 minutes)

(టీ విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 1.19 ని.లకు ప్రారంభమయింది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. CHAIRMAN: Now, I will take up the Short Discussion on Jala Yagnam. Mr. R. Revanth Reddy will initiate the discussion.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఇప్పుడు కేవలం introduction వరకే తీసుకోండి.

MR. CHAIRMAN: He will initiate the discussion. Let us have some progress on it then we will decide upon it.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, మీ ఛాంబర్స్‌లో జరిగిన దాన్ని చెప్పితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఏడవ తేదీన ఫ్లోర్‌లీడర్స్, అపోజిషన్ లీడర్స్, మంత్రులందరి సమక్షంలో ఒక ఇన్సిడెంట్ జరిగింది. అయితే సమస్య ఒక సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయింది. ఇటువంటి సంఘటన మళ్లీ జరగకుండా చూస్తామని అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. చాలా సంతోషం. I congratulate everyone.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, జర్నలిస్టుల అరెస్టు విషయం గురించి చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : కర్నూలులో జర్నలిస్టుల అరెస్టు గురించి ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ చేయడమయింది. దాని మీద హోమ్ మినిస్టర్‌గారు వివరించారు. తరువాత ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు కూడా సాయంత్రం అయిదున్నర గంటలకు ప్రెస్ వాళ్లను కలుస్తున్నారు. హోమ్ మినిస్టర్‌గారు కూడా రేపు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అట్లాగే ఎం.ఐ.ఎం. వాళ్లు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన హోమ్ మినిస్టర్‌గారు సెలవిచ్చారు. Now, we will go to Short Discussion on Jala Yagnam. Mr. Revanth Reddy will initiate the discussion. The time allotted is ten minutes.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇప్పుడు చర్చను మా రేవంత్‌రెడ్డి ఇనీషియేట్ చేస్తారు. తరువాత కంటిన్యూ చేయడానికి అవకాశం ఇవ్వండి.

మ.1.20

## లఘుచర్చ

## ఆయకట్టు అభివృద్ధి, జలయజ్ఞంపై

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు జలయజ్ఞం మీద సభలో జరిగే చర్చను ప్రారంభించేందుకు నాకు ఈ అవకాశమిచ్చిన తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన రాష్ట్రంలో ప్రధానంగా 40 నదులు వున్నాయి. ఆ నదుల ద్వారా మనకు అందుబాటులో వున్నవి 2264 టిఎంసిలు మాత్రమే. అందులో మనం వాడుకుంటున్నవి 1765 టిఎంసిల నీరు. ఆ నీటి ద్వారా 1.28 లక్షల ఎకరాల ఆయకట్ట స్థిరీకరణ చేసుకుంటున్నామని మనం చెప్పుకుంటున్నాము.

మన రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. 2004 ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లే ముందు ఆయా రాజకీయ పార్టీలు తమ తమ మానిఫెస్టోలలో అనేక అంశాలను పొందుపరచుకోవడం జరిగింది. ఇప్పుడు వున్న ఈ ప్రభుత్వం జలయజ్ఞాన్ని చేపట్టి రైతులకు నీటి కేటాయింపులను పెంచి, తద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. జూన్ 2004 లో ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో మాట్లాడుతూ రు.46 వేల కోట్లతో 26 ప్రాజక్ట్‌ల నిర్మాణం చేపట్టి వాటిలో 8 ప్రాజక్ట్‌లను 2 సంవత్సరాలలో పూర్తి చేసి 16.60 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పడం జరిగింది. మిగతా 18 ప్రాజక్ట్‌లను 5 సంవత్సరాలలో పూర్తి చేసి 50 లక్షల ఎకరాలకు నీటి కేటాయింపులను చేస్తామని చెప్పడం జరిగింది.

దాని తరువాత 14-7-2007 నాడు ముఖ్యమంత్రి గారు అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, జలయజ్ఞంలో భాగంగా 2008 చివరికల్లా 26 ప్రాజక్టులను పూర్తి చేసి, 2009లో 6 ప్రాజక్టులను పూర్తి చేసి మొత్తం 12 లక్షల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందిస్తామని చెప్పారు. 25-10-2007 నాడు తాడిపూడి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వీరప్ప మొయిలీ గారు '' ఈ రాష్ట్రంలో రు.60000 కోట్లతో 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని అంటే నేను మొదట్లో నమ్మలేదు కాని ఇక్కడకు వచ్చిన తరువాత స్వయంగా చూసి ఆశ్చర్యపోతున్నాను. గడచిన 3, 4 ఏళ్లలో 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, 2004 డిసెంబరు నాటికి మరొక 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తారని నాకు నమ్మకం కలిగింది. సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్‌ల కలలను వై.ఎస్. సాకారం చేస్తున్నారని '' మాట్లాడడం జరిగింది.

సంబంధిత సాగునీటి శాఖా మంత్రి గారు ఇంటర్నెట్‌లో సమాచారాన్ని పెడుతూ, 11.09 లక్షల ఎకరాలకు 3 సంవత్సరాలలో సాగునీరు అందిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం జరిగింది, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వీరప్ప మొయిలీ గారేమో 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అంటున్నారు.

శ్రీ పి.సుధాకర రెడ్డి : వీరప్ప మొయిలీగారు సభలో లేని వ్యక్తి కాబట్టి, వారికి సంబంధించిన ఏ అంశం మాట్లాడదలచుకున్నా బయట స్టేట్‌మెంట్ ఇచ్చుకోవాలి కాని ఇక్కడ మాట్లాడకూడదు.

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, ఇది ఆరోపణ కాదు. ఆయన జస్ట్ మెన్షన్ చేసారు, మెన్షన్ చేసి మాట్లాడడం తప్పు కాదు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : సర్, నేను వ్యక్తిగతంగా ఇక్కడ ఎవరి మీదా ఆరోపణలు చేయలేదు. ఈ విధంగా ఫలానా సమయాలలో ఫలానా వారు ఫలానా స్టేట్‌మెంట్స్ ఇచ్చారని చెబుతున్నాను. వారు చెప్పిన విషయాలకు సంబంధించి రాష్ట్ర ప్రజలకు క్లారిటీ రావలసిన అవసరం వుంది. ఎందుకంటే జలయజ్ఞం ద్వారా సాగులోకి తెచ్చే భూమి వివరాలను సంబంధిత మంత్రి గారు ఒక రకంగానూ, ముఖ్యమంత్రి గారు ఒక రకంగానూ, వీరప్ప మొయిలీ గారు మరొక రకంగానూ చెప్పారు కాబట్టి ఆ విషయం మీద ఏది వాస్తవమో ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుంది.

ఈ రోజు ప్రభుత్వం రు.46 వేల కోట్లతో మొదలు పెట్టిన నిధుల కేటాయింపులు దాదాపుగా 1.30 లక్షల కోట్లకు పెరిగింది. ఆయకట్టు 11 లక్షల ఎకరాలని చెప్పారు. ఈ రోజు నేను అడుగుతున్నాను, 11 లక్షల ఎకరాలు ఎక్కడైతే ఇచ్చా రో అక్కడకు ఎక్కడికైనా మేము తీసుకెళతాము, మంత్రి గారికి స్టేట్ మీడియా మీద నమ్మకం లేకపోతే నేషనల్ మీడియాను కూడా తీసుకెళదాము, 11 లక్షల ఎకరాలు కాదు కదా, 3, 4 లక్షల ఎకరాలకు కూడా పూర్తి స్థాయిలో ఇప్పటి వరకూ, ఈ 3, 4 సంవత్సరాలలో నీరు అందించలేదు. ఇంటర్నెట్‌లో ఈ రకమైన సమాచారాన్ని పొందుపరుస్తున్నారు కాబట్టి, వాస్తవ విషయాలను ఈ సభకు చెప్పాలని కోరుతున్నాను. ఇదే కాకుండా, ప్రభుత్వం చేపడుతున్న ప్రాజక్టులను నాణ్యతతో చేయడానికి సరియైన సమయంలో పూర్తి చేయడానికి, ఇ.పి.సి. అనే విధానాన్ని ఇంట్రడ్యూస్ చేసారు.

ఇ.పి.సి. అంటే, ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్. కాని ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను గమనించినట్లయితే ఇ.పి.సి. అనే పదానికి అర్థం మారిపోయింది. ఇ అంటే ఇంజనీర్స్, పి అంటే పొలిటీషియన్స్, సి అంటే కాంట్రాక్టర్స్. వీరందరూ కలసి, వారికి అనుగుణంగా డిజైన్‌లను మార్చుకుని మొదట ప్రభుత్వం ఎస్టిమేట్ చేసిన దానిని మార్చి, కాంట్రాక్టర్లకు అనుకూలంగా రేట్లను ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. ఎల్లంపల్లి కాని, కల్వకుర్తి కాని, హంద్రీ నీవా కాని, పులివెందుల ప్రాజక్ట్ కాని, – ఏ ప్రాజక్ట్ తీసుకున్నప్పటికీ, మొదట ప్రపోజల్ పెట్టినప్పటి నిధుల కంటే దాదాపుగా 2 రెట్లు, 3 రెట్లు ఎన్‌హాన్స్ చేసారు.

ఒక ప్రాజక్ట్ కట్టే ముందు ఇంటర్నల్ బెంచ్ మార్క్ చేసి, సర్వే చేసి ఒక రిపోర్టును పెట్టుకుంటారు. దాని తరువాత ఏ కాంట్రాక్టరుకైతే కాంట్రాక్ట్ వస్తుందో, వారికి ఇ.పి.సి. సిస్టమ్‌లో డిటెయిల్డ్ సర్వే చేయవలసిన బాధ్యత వుంది. దానికి కావలసిన ప్రొక్యూర్‌మెంట్ వారే చేసుకోవాలి, సర్వే వారే చేసుకోవాలి, డిజైన్స్ వారే చేసుకోవాలి. ఇవన్నీ అయిన తరువాత సెంట్రల్ డిజైన్స్ వారికి అప్పగించాలి. కాని ఈ రోజు వరకూ 45 ప్రాజక్టులకు అగ్రిమెంట్ జరిగితే ఏ ఒక్క ప్రాజక్టుకూ, ఏ ఒక్క కాంట్రాక్టరూ ఒక డిటెయిల్డ్ ప్రాజక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేయలేదు. ఎక్కడికక్కడ ఇంటర్నల్ బెంచ్‌మార్క్ కోసం చేసుకునే ఎస్టిమేషన్లు ఏవైతే వున్నాయో, ఆ ఎస్టిమేషన్ల మీద అడ్‌హాక్ పేమెంట్స్ చేసుకునే పరిస్థితి వచ్చిందంటే, 2 సంవత్సరాలలో 16.5 లక్షల ఎకరాలకు ముఖ్యమంత్రి గారు నీరు అందిస్తామని ఇవ్వలేకపోయారంటే, అది కాంట్రాక్టర్ల వైఫల్యమా, సాగునీటి పారుదల శాఖ వైఫల్యమా అనేది అర్థం కావడం లేదు. మరి ఇ.పి.సి.ని ఎందుకు ఇంట్రడ్యూస్ చేసారు, ప్రభుత్వం ఏ విధానం అనుకున్నది, ఏ విధానాన్ని పాటిస్తున్నారనేది చెప్పవలసిన బాధ్యత కూడా మంత్రిగారిపై వున్నది.

ఇదే కాకుండా ఈ రోజు ప్రభుత్వం ఇన్‌టైమ్‌లో ప్రాజక్టులను పూర్తి చేయాలని క్యాటగిరీ 1, క్యాటగిరీ 2 అని విభజించి కాంట్రాక్ట్‌లను పిలవడం జరిగింది. అయితే నేనిక్కడ అడిగేది, ఈ ఇపిసి సిస్టమ్‌లో ఏ కాంట్రాక్ట్ కంపెనీకైతే అవార్డు వస్తుందో, వారు 50 శాతం కంటే ఎక్కువ సబ్ కాంట్రాక్ట్‌కు ఇవ్వడానికి వీలు లేదు.
మ. 1.30

50%కంటే ఎక్కువ సబ్ కాంట్రాక్టర్స్‌కి ఇవ్వడానికి లేదు. ఆ 50 శాతం సబ్ కాంట్రాక్ట్‌కి ఇచ్చే విషయంలో కూడా సంబంధిత డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చి వాటి అప్రూవల్ తీసుకొని అగ్రిమెంట్ చేసుకోవాలి. ఈ రోజు ఈ రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టు వద్దకు అయినా వెళుదాము. ఏ ప్రాజెక్టులో అయినా ఈ కొత్త కాంట్రాక్టర్లు ఇన్ టైమ్‌లో చేస్తారని ఇచ్చారో వారు నూటికి నూరు శాతం సబ్ కాంట్రాక్టర్స్‌కి ఇచ్చారు. ఆ సబ్ కాంట్రాక్ట్ తీసుకొన్న వారికి కూడా పనుల్లో ప్రీవియస్‌గా అనుభవం ఉండాలి. కానీ వారికి అనుభవం లేదు. కానీ మీరు వారికి ఇచ్చేశారు. దాని తరువాత, ఆ సబ్ కాంట్రాక్టర్స్ మళ్లీ పిల్ల కాంట్రాక్ట్‌ర్స్‌కి ఇచ్చారు. ఒక ప్రాజెక్టులో 20 కి.మీ.లో 30 కి.మీలో కాలువ త్రవ్వేది ఉంటే, ఇంకా ఆ పిల్ల కాంట్రాక్టర్లకు, ఆరు కి.మీ ఒకరికి, మరో ఆరు కి.మీ ఒకరికి ఇలా రకరకాలుగా విభజించి ఇవ్వడం వల్ల ఈ రోజు ప్రధాన కాలువలు త్రవ్వుతున్నారో, ఒక దూరంలో కాలువలు త్రవుతున్నారు, మరో చోట త్రవ్వడంలేదు. ఇంకో చోట త్రవ్వుతున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుల ఉనికికే ప్రమాదాన్ని తెచ్చే పరిస్థితి ఈ ఇ.పి.సి. సిస్టం వల్ల వచ్చింది. ఇ.పి.సి. సిస్టమ్‌తో ప్రాజెక్టులు ముందుకు వెళ్లాలని అనుకొంటున్నారు. అవి ముందుకు వెళ్లక పోను, సంవత్సరాల తరబడి వెనుకకు వెళ్లిపోతున్నాయి. నాణ్యత లోపిస్తోంది. ఈ నాణ్యత విషయంలో ఇరిగేషన్ ప్రాజేక్టులోని ఇంజనీర్ల క్వాలిటీ చెక్ ప్రక్కన పెట్టేసి, థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ ఒక దాన్ని ఇంట్రోడ్యూస్ చేశారు. వీటన్నిటిని చూస్తుంటే, కాకులను కొట్టి గద్దలకు, గద్దలను కొట్టి రాబందులకు పెట్టినట్లు ఉంది. చిన్న కాంట్రాక్టర్లు, పెద్ద కాంట్రాక్టర్లు, వారి తరువాత పిల్ల కాంట్రాక్టర్లు. ఈ రోజు మెయిన్ కాంట్రాక్టు ఎవరికి వచ్చినా వారు దాదాపు 30నుండి 40 శాతం సబ్ కాంట్రాక్టర్స్‌కి ఇస్తే, వారు 10 నుండి 15 శాతం క్రింద కాంట్రాక్టర్స్‌కి ఇస్తున్నారు. ఈ రోజుఏ ప్రాజెక్టు తీసుకొన్న ఎస్టిమెటెడ్ కాస్ట్ మీద 50% తక్కువకి ఈ రోజు ఫీల్డ్ మీద పడుతున్నట్లు అర్థమౌతోంది. ఈ రోజు ఎన్‌హ్యాన్స్ చేసిన రేట్లు కాంట్రాక్టర్ల లాభం కోసమే ఎన్‌హ్యాన్స్ చేశారా? లేక నిజంగానే దానికి అంత రిక్వాయిర్‌మెంట్ ఉందా. పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రతి ప్రాజెక్టు క్రింద ఎవరు మెయిన్ కాంట్రాక్టర్లు, ఎవరు సబ్ కాంట్రాక్టర్లు, ఎవరు చిన్న కాంట్రాక్టర్లు ఉన్నారో వారి లిస్ట్‌ని సభకు సమర్పించాల్సిని అవసరం ప్రభుత్వానికి ఉంది. అనుభవం లేని వారు రెండు జె.సి.బి. టిప్పర్స్‌ని కొనుగోలు చేసి ఇరిగేషన్ ప్రాజెక్టుల వర్క్స్ చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో దీన్ని బట్టే తెలుస్తోంది. కాంట్రాక్టర్స్‌కి చేసిన పేమెంట్స్, వారు సబ్ కాంట్రాక్టర్లకు చేసిన చెల్లింపులను ఒక పర్యాయం పరిశీలిస్తే నూటికి నూరు శాతం ఎక్కడ తప్పు జరుగుతుంది, ఈ తప్పుకు ఎవరు బాధ్యులో అర్థమౌతుంది. ప్రభుత్వం కాంట్రాక్టు ఇచ్చినప్పుడు పది శాతం మొబిలైజేషన్ ఫండ్ ఇస్తుంది. ఈ పది శాతం మొబిలైజేషన్ ఫండ్ తీసుకొన్న కాంట్రాక్టర్, కంపెనీలు ఏ ఒక్కరు కుడా మెషనరీ కొనుగోలు చేయలేదు. ఆ ఫండ్‌ని తీసుకువెళ్లి రియల్ ఎస్టేట్‌లోనో, ఇతరత్రానో ఇన్‌వెస్ట్ చేశారు. ఈ విషయం కూడా పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎవరైతే తప్పులు చేశారో వారిపైన ఎటువంటి చర్యలు మీరు తీసుకొంటారు. ఎట్లా వారి నుండి రికవరీ చేస్తారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజల కోసం ఏదైతే విధానాన్ని ఎన్నుకొందో దాన్ని నేను అభినందిస్తున్నాను. రైతులకు అవసరమైన ఎజండా తీసుకొంది. దానికి అభినందిస్తున్నాం. కానీ ప్రాక్టికల్‌గా ఫీల్డ్‌పై ఏమాత్రం ప్రజలను గానీ, రైతులను గానీ ఏమాత్రం సమన్వయ పరిచే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు పరిశీలించినప్పటికి, ఎక్కడికి వెళ్లినా ఏ విధానం చూసినా కాంట్రాక్టర్స్‌కి అనుకూలంగానే

ఉంది. దీని విషయంలో మంత్రిగారు ముఖ్యమంత్రి గారు కూడా దృష్టి పెట్టాలి. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ ఏదైతే ఉందో అది ఒక ఫ్రాడ్ లా కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు దాదాపు రూ. 58 కోట్లు రాష్ట్రంలో ఇప్పటి వరకు వారికి ఇచ్చారు. అంటే వారు ప్రాజెక్టుపైన పూర్తి స్థాయిలో ప్రభావం చూపించిగాని, అక్కడ జరుగుతున్న పనుల నాణ్యత పరిశీలించి గానీ.... నాణ్యతగా పరిశీలించే విధంగా కాంట్రాక్టర్లకు ఎక్కడా సూచనలు ఇచ్చిన పరిస్థితులు కనిపించడం లేదు. కాబట్టి, థర్డ్ పార్టీ అంటే, ప్రభుత్వంలో ఉన్న ఇంజనీర్స్‌పై కానీ, ప్రభుత్వంలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్స్‌పై కానీ ప్రభుత్వానికి నమ్మకం లేదు. అయితే, ఈ రోజు థర్డ్ పార్టీ ఏజన్సీ తప్పు చేస్తే వారి నుంచి ప్రాజెక్టుల విషయంలో జరిగిన నష్టాన్ని రికవరీ చేయడమే కాకుండా, వారికి ఇచ్చిన బిల్స్‌లో కుడా రికవరి చేసే విధానం ప్రభుత్వం దగ్గర ఉందా. థర్డ్ పార్టీ ఏజన్సీ ఎవరు. రాష్ట్రానికి చెందిన వారా? లేక ఇతర రాష్ట్రాలకు చెందిన వారా. ఈ క్వాలిటీ చెక్ చేయాల్సిన వారిఎక్స్‌పీరియన్స్, ఎలిజిబిలిటీ విషయాలు సభకు చెప్పాలని కోరుతున్నాను.

సాగు నీరందించే విషయంలో ఈనాడు కాలువలు త్రవ్వకుండానే 11 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామని చెప్పడం జరిగింది. వాటి విషయంలో కూడా మేము నిరూపిస్తాము. ఇదేకాకుండా ఈ రోజు ప్రభుత్వ ఈ విధానం వల్లఅసలు విషయాలు ప్రక్కకు పోయి ఇ.పి.సి. సిస్టమ్‌లో ఉన్న దాన్ని.... ముఖ్యమంత్రి గారు ఏమి చెపుతున్నారంటే, ఇ.పి.సి. ప్రాజెక్టులోని డిజైన్స్‌లో మార్పుల్లో తప్పులు జరిగినా కాంట్రాక్టర్‌కే సంబంధం అని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఇపిసి సిస్టమ్ వల్ల డిజైన్స్‌లో మార్పులు జరిగి, ఒక వేళ ఖర్చులు తగ్గినా, పెరిగినా కూడా ఏదైతే కాంట్రాక్ట్‌కి ఇస్తున్నామో దాని ప్రకారమే పే మెంట్ చేస్తాము. పెరగడం, తగ్గడంతో మాకు సంబంధం లేదు అది కాంట్రాక్టర్ బాధ్యత అని ముఖ్యమంత్రి చెప్పారు. డిజైన్ మార్పుల వల్ల వచ్చే మిగిలే సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి చెందాలని చెప్పి విజిలెన్స్ కమీషన్ వారు రిపోర్టు ఇచ్చారు. అంటే డిజైన్స్‌లో జరిగే మార్పుల వల్ల కాంట్రాక్టర్‌కి ఏదైతే అవార్డు ఇచ్చారో దాంట్లో మిగిలే నిధులు ప్రభుత్వానికి అప్పగించాలని విజిలెన్స్ కమీషనర్ రిపోర్టు ఇచ్చారు. సాగునీటి కార్యదర్శి, హీరాలాల్ సమారియా గారు డిజైన్స్‌లో మార్పులు జరిగితే సంబంధిత చీఫ్ ఇంజనీర్ వాటిని పరిశీలించి ప్రతిపాదిత ఖర్చులో ఎక్కువ నిధులు కనిపిస్తుందో వాటిని ప్రభుత్వానికి నివేదించాలని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. విజిలెన్స్ కమీషనర్ ఇంకో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. సంబంధిత ఇరిగేషన్ సెక్రెటరీ గారు మరో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. డిజైన్స్‌లో మార్పులు జరిగితే, సమారియా గారు జారీ చేసిన మెమో నెం.16937 మేజర్ ఇరిగేషన్ తేదీ 16.11.2006 న స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రిగారు చెప్పాలి, ఎక్కడైనాడిజైన్స్‌లో మార్పులు జరిగితే ఆ డిజైన్స్ వల్ల మిగిలిన డబ్బుని ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు అప్పగించారా చెప్పాలి. ఏ ప్రాజెక్టు చూసినా, మొదటి రోజు కాంట్రాక్టర్ తగ్గించుకోవడానికి చూపించిన క్యాటగిరి 1, క్యాటగిరి 2 లో ఏవైతే కంపెనీలు ఉన్నాయో ఆ పనులు అమలు చేయడానికి ఎక్కడా ముందుకి రావడం లేదు. ఎందుకంటే, జరిగిన ప్రాజెక్టుల డెవలప్‌మెంట్ చూస్తేనే మనకు అర్థమౌతుంది. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన 8 ప్రాజెక్టులు, ఇంకా రెండు సంవత్సరాలైతే గాని పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. క్యాటగిరి వన్ క్రింద ఏ కాంట్రాక్టర్ తీసుకొన్నారో, ఏ కంపెనీలు ఉన్నాయో, ఆ కంపెనీలు కాంట్రాక్ట్ తీసుకోవడం, పది శాతం మొబిలైజేషన్ ఫండ్ తీసుకోవడం, దాని తరువాత ఈ కాంట్రాక్ట్‌ని 30, 40 శాతం తగ్గించుకొని సబ్ కాంట్రాక్ట్‌కి ఇవ్వడం లో చూపించిన ఉచ్చుకత, చూపించిన స్పీడ్ ఈ రోజు ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లడంలోకానీ, పనులు విషయంలో కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఏ ప్రాజెక్టుని పరిశీలించినా ఈ విషయం మనకు అవగతమౌతుంది. భూసేకరణ విషయంలో ప్రభుత్వమే మాతో సహకరించడం లేదని కాంట్రాక్టర్లు అంటున్నారు. ప్రభుత్వానిదే

తప్పు కాబట్టే మేము డిలే చేస్తున్నాము. ఈ డిలే వల్ల మాకు ఏదైతే నష్టం జరిగిందో దాన్ని కూడా ఈ ప్రభుత్వమే భరించాలని వారు అంటున్నారు. (కం)

మ.1.40

ఈ రోజు ప్రభుత్వం దగ్గర భూసేకరణకు ఏదైనా సరైన విధానం వున్నదా? ఈ వర్క్‌లు ఇచ్చి 10 శాతం మొబలైజేషన్ ఫండ్సు ఇచ్చిన తరువాత ప్రభుత్వం ఎందుకు భూసేకరణ విషయంలో స్పీడ్ చూపించడం లేదు? ఈ రోజు కాంట్రాక్టర్సు మొగుడ్ని కొట్టి మొగసాలకి ఎక్కినట్టు ప్రభుత్వం మీదకు తిరుగుతున్నారు. మీరు భూములు ఇవ్వలేదు కాబట్టి మేము ప్రాజెక్టులను చేయడం లేదు అంటున్నారు. భూములు ఇచ్చిన దగ్గర కూడా ఎక్కడ కాంట్రాక్టర్లు సరైన విధంగా పనిచేయడం లేదు. కాబట్టి వారి మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిన అవసరం వుంది. ఈ థర్డుపార్టీవల్ల చాలా వాటిల్లో వంశధార, కల్వకుర్తి ఎక్కడైనా కాని ఈరోజు మంచి కాంట్రాక్టర్లు పనిచేసిన దగ్గర మంచిగా కనిపిస్తుంది. సబ్ కాంట్రాక్టర్లు చేసిన చోట నష్టం జరిగింది. ఈ థర్డు పార్టీ వాళ్ల మీద కూడా చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు ఝంఝావతి ప్రాజెక్టు రబ్బర్ డ్యామ్ ప్రారంభించారు. ఇంకా 2, 3 ప్రాజెక్టులు ప్రారంభించారు. ప్రాజెక్టులపైన ముఖ్యమంత్రిగారికి ప్రేమ వుందేమో కాని, ముఖ్యమంత్రిగారి హెలీకాప్టర్ ఎగరగానే ఆ ప్రాజెక్టులు ఎగిరి వస్తున్నాయి ఝంఝావతి దగ్గర డ్యామ్ కొట్టుకుపోయింది. కె.సి. కెనాల్ లైనింగ్ కూడా పూర్తి స్థాయిలో పోయింది. గురురాఘవేంద్ర కూడా పోయింది. మొన్న ఆంధ్రజ్యోతి పేపర్లో వచ్చింది చూసే వుంటారు. జలయజ్ఞంలో మొక్కలు మొలిచాయి. ముఖ్యమంత్రిగారికి ఇష్టమైన పులివెందుల ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నష్టం జరిగి కెనాల్ ప్రారంభించక ముందే సిమెంటు కెనాల్ అన్ని కొట్టుకుపోయాయి, వాటిలో మొక్కలు మొలిచాయి. ఇక్కడ పేపర్లో రాస్తారు ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికి అత్యంత ఇష్టమైన పులివెందులలో ఆయన ఆత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జలయజ్ఞంలో మొక్కలు మొలిచాయి. ప్రాజెక్టు పూర్తి కాకపోయినా దేవుడి రాజ్యమని, వరుణ దేవుడి ఆజ్ఞ అని లైనింగ్‌పైన పచ్చగా పచ్చని మొక్కలు మొలుస్తున్నాయని సిమెంటు లైనింగ్ కూడా పలకల, పలకలగా ఊడి వస్తుంది. ముఖ్యమంత్రిగారి సొంత నియోజకవర్గంలో జలయజ్ఞానికి పట్టిన దుస్థితి, సాగునీటి ప్రాజెక్టుల నాణ్యతలో ప్రత్యక్ష నిదర్శనం ఇది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇవాళ కేటాయించిన నీరు వరదలై పారడంలేదు. అవినీతి వరదలై పారుతుంది. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా హామీల వర్షంగా కురుస్తుంది. కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు దోపిడి చేసుకుంటున్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం, కనీసం కాంట్రాక్టర్లు ఎవరు? వీళ్ల చరిత్ర ఏమి? ఇంతకుముందు వీళ్లు ఇచ్చిన సబ్ కాంట్రాక్టర్లకు ఇంతకు ముందు ఏ ఏ వర్క్సులో అనుభం వుంది . వాళ్ల అనుభవాన్ని పరిశీలించవలసిన అవసరం వున్నది. గత సభలో కూడా మనం చర్చించడం జరిగింది. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ మీద జి.ఒ. నెం .34 ఇవ్వడం జరిగింది. దాంట్లో ఇంతకుముందు ప్రభుత్వం ఒక టిఎంసి వాటర్‌కు 10 వేల ఎకరాలని బేస్ చేసుకొని ప్రాజెక్టులు డిజైన్ చేయడం జరిగింది. అందులో పూర్తి స్థాయిలో జి.ఒ. నెం .34లో ఒక టిఎంసి, మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ ప్రకారం 15 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం ఒక టిఎంసికి 10 వేల ఎకరాలు అని ఉద్దేశించింది ఇప్పుడు ప్రభుత్వం ఆయకట్టు పెంచిందా? పెంచితే ఏ ఏ ప్రాజెక్టుల క్రింద పెంచిందో చెప్పవలసిన అవసరం వున్నది. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ విషయానికి వస్తే గత ప్రభుత్వంలో 1500 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి రెండు లక్షల 50 వేల ఎకరాల కోసం ఆయకట్టుకు 189 కోట్ల రూపాయలకు టెండర్సు పిలిస్తే 18 నుంచి 40 శాతం లెస్‌లో టెండర్సు వచ్చాయి. కాని ప్రభుత్వం మారిన తరువాత విధానం మారింది ఆయకట్టు మూడు లక్షల 40 వేల ఎకరాలకు పెరిగింది. ఆయకట్టు పెరిగిందేమో 90 వేల ఎకరాలు, నిధులు పెరిగింది ఏమో 2,990 కోట్ల రూపాయలకు పెంచారు. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌లో 6 లక్షల ఎకరాలకు

నీరు అందిస్తామని మా ఉద్దేశ్యం అని చెబుతున్నారు. కాని ఒక టిఎంసికి 10 వేల ఎకరాల క్రింద తీసుకుంటే కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌కు 25 టిఎంసిలు మాత్రమే కేటాయించారు. ఈ రోజు లెక్క ప్రకారం చూస్తే 34 టిఎంసిలు కేటాయించవలసిన అవసరం వున్నది. మూడు లక్షల 40 వేల ఎకరాలకు ఇరిగేషన్ ప్రాజెక్టు వర్క్సు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలంటే 60 టిఎంసిల నీరు కేటాయించవలసిన అవసరం వున్నది. ఈ మూడున్నర సంవత్సరాలలో ఎన్నోసార్లు రిప్రజంటు చేసినాము, మా జిల్లాకు సంబంధించిన ఎంఎల్ఎలు కూడా ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. కాని ఇంతవరకు దాని మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంటే ముఖ్యమంత్రిగారు కొన్ని జిల్లాలను పూర్తిగా అన్యాయం, నిర్లక్ష్యం చేసి ఇరిగేషన్ డిపార్టుమెంటును నిర్లక్ష్యం చేసే పరిస్థితి వున్నది. దీనిని సరిదిద్దాల్సిన అవసరం వున్నది. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు 125 టిఎంసిలు పారితే ఒక రోజు 40 వేల క్యూసెక్కుల నీరు తీసుకుపోవడానికి డిజైన్ చేసినారు. కృష్ణా నదికి 30 రోజులు మాత్రమే వరద నీరు వస్తుంది. అదే ప్రాజెక్టు క్రింద కృష్ణా వాటర్ క్రింద ఉన్న కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ వరద నీరు 90రోజులు వస్తాయని చెబుతున్నారు. అంటే ఆ ప్రాజెక్టు మాత్రం 90 రోజులు డిజైన్ చేసినారు. పోతిరెడ్డిపాడుకు మాత్రము 30 రోజులు డిజైన్ చేసినారు, ఇది ఎక్కడి న్యాయం? రాష్ట్ర ప్రజలను మొత్తం సమైక్యంగా చూడవలసిన ముఖ్యమంత్రిగారు సొంత జిల్లాకు వస్తే మాత్రం ఒక రకమైన నియమావళి పాటించి ప్రక్క జిల్లాకు వస్తే ఇంకో రకమైన నియమావళి పాటించడం ఎంతవరకు కరెక్టు? దీనిని సరిదిద్దాల్సిన అవసరం వున్నది. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌కు మొదట్లో టెండర్లు పిల్చినప్పుడు 20 .5 మీటర్లు బెడ్‌విడ్తు కాల్వలు తవ్వాలని టెండర్సు పిలవడం జరిగింది. ఇ.పి.సి. ద్వారా 11.5 మీటర్లుకు మార్చినారు, మధ్యలో మేము పోరాటలు చేయగా దానిని 16.5 మీటర్లకు పెంచినట్లు వుంది. ఈ వేరియేషన్ ఎమౌంట్సు అన్ని కూడా గవర్నమెంటుకు రావలసిన అవసరం వుంది. మేజర్ లిఫ్టు ఇరిగేషన్ పనిచేయాలంటే పూర్తి స్థాయిలో లిఫ్టు ఇరిగేషన్ మోటార్లు పనిచేయాలి. ఆ కాంట్రాక్టర్లు పిల్చిన దాంట్లో ప్రభుత్వం స్పష్టంగా అగ్రిమెంటు మూడింటికి ఒకేరకమైన మోటార్లు పెట్టాలి, ఒకే రకమైన కెపాసిటీలు పెట్టాలని స్పష్టీకరించడం జరిగింది. కాని లిఫ్టు 1లో, 3లో బిహెచ్ఇల్ మోటార్లు పెడుతున్నారు. లిఫ్టు రెండులో కాంట్రాక్టరు మాత్రము నేను బిహెచ్ఇల్ మోటార్లు పెట్టను నాకు నచ్చిన మోటార్లు పెడతానని చెప్పి ఆయన ఫిన్‌ల్యాండ్ దేశం నుంచి తరువాత ఆస్ట్రేయా నుంచి ఎబిపి మోటార్సు, హ్యాండ్ పంపులు తీసుకొని వచ్చి ఒక దేశంలో మోటార్లు తీసుకొని వచ్చి ఇంకో దేశంలో హ్యాండ్ పంపులు తీసుకొని వచ్చి ఈయన మా ఊర్లో పెడితే ప్రజలు ఏమైపోవాలి? ఇంతవరకు ఈ కెపాసిటిగల మోటార్లు ఈ దేశంలో ఎక్కడ లేవు, ఏ మోటార్లు ఉపయోగించాలన్నా ప్రభుత్వం ఇండివిడ్యువల్ సర్టిఫికెటు తీసుకోవాలి, దానిని ఉపయోగించి నాణ్యతా పరంగా పనిచేస్తుంది అని సర్టిఫికెటు తీసుకుంటే తప్ప మనం వాటిని ఉపయోగించకూడదు. కాని అధికారులను విదేశాలకు తీసుకొని వెళ్లారు, కాని ఈ దేశంలో ఎక్కడ లేవని ఒప్పుకుంటుంది. ఈ రకంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంవల్ల ప్రజలకు నష్టం జరుగుతుంది ప్రాజెక్టు మొత్తం డిఫంక్ట్ అయిపోయే అవకాశం వుంది. లిఫ్టు మోటార్లు సైమల్టేనియస్‌గా పనిచేయకపోతే కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ మొత్తం నాశనం అయిపోతుంది. దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈ వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా రైతులను ఆదుకోవలసిందే. ఈదేశంలో అత్యంత వెనుకబడ్డ పాలమూరు జిల్లాను నిర్లక్ష్యం చేసినందువల్ల రైతులు కన్నీరు మున్నీరుగా ఉన్నారు. 14 లక్షల మంది వలసపోతున్నారు. ఈ జిల్లాను పట్టించుకోకుంటే రాష్ట్రం మొత్తాన్ని ఏ రకంగా పట్టించుకుంటారో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న విధానం ఏమిటి? ఇపిసి సిస్టమ్‌లో అవకతవకల మీద ఎలాంటి చర్య తీసుకుంటారు. గ్యామన్ ఇండియా వాళ్లు తీసుకున్న వర్క్సులో పూర్తి స్థాయిలో అవినీతి వరదైపారుతుంది. సతీష్‌చంద్ర గారు ఇరిగేషన్ వాళ్లు ఇన్‌స్పెక్టు చేసినారు చాలా రిపోర్టులు ఉన్నాయి. కాని వాటి మీద ఏమి చర్య తీసుకున్నట్టు కనిపించడంలేదు. ప్రభుత్వం

మొదలు పెట్టిన విధానం ఏవిధంగా మొదలు పెట్టింది. తరువాత ఏ విధంగా హెన్‌య్యాన్సు జరిగింది. హెన్‌య్యాన్సు జరగడానికి కారణాలు ఏమిటి, ఇపిసి సిస్టమ్‌లో ఇంటర్నేషనల్ బెంచి మార్కు ప్రభుత్వం దగ్గ ర ఉండవలసిన కాపీలను మొదలు కాంట్రాక్టర్ల దగ్గరకు చేరినాయి. కాంట్రాక్టు తీసుకున్న వాళ్లు డిటేల్డు సర్వే రిపోర్టు ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయలేదు. ఒకవేళ సబ్‌మిట్‌చేస్తే ఆ కాగితాలు సభ ముందు పెట్టగలరా? డాక్యుమెంట్సు తేవలసిన అవసరం వున్నది. చిన్న చిన్న వర్క్సు చేస్తే పేమెంట్సు చేస్తు న్నారు, దానివల్ల వాళ్లు పేమెంటు తీసుకొని భవిష్యత్తులో జరగాల్సిన వర్క్సు ఒకవేళ వాళ్లు వదిలివేస్తే ఈ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో డిఫంక్ట్ అయి అంతా పోయి అసలు ప్రజలకు పనికిరాని ప్రాజెక్టులు అవుతాయి. ఆంధ్రప్రదేశ్ స్టేటు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ క్రింద చిన్న చిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ మైనర్ ఇరిగేషన్‌లో ఎపిఐడిసిలో ప్రభుత్వం ఒక విధానం తీసుకుంది. 75 హెచ్‌పిపైన వుండే మోటార్లకు లిఫ్టు ఇరిగేషన్ వాటికి డైరక్టుగా లైన్‌వేసి 16 గం టలు కరెంటు ఇస్తామని ప్రభుత్వ విధానం చేపట్టింది. ఈ ఎపి ఐడిసిలో ఎన్ని 75 హెచ్‌పి ఎబౌవ్ ఉన్న ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి డైరక్టు లైన్ వేసినారు, ఇప్పటికి ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, వాటి వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. దాంట్లో చిన్న పాయింటు ఇంతకుముందు పేమెంటు కట్టే ముందు రైతులు ఏమి చేశారంటే 75 హెచ్‌పిపై ఉన్నా కాని రేటు ఎక్కువ వుంటుందని చెప్పి 74, 73 హెచ్‌పి చూపించుకొని దాఖలాలు ఉన్నాయి. వాటిని కూడా సరిదిద్దవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా చెప్పవలసింది ఆయకట్టు క్రింద రైతు సంఘాలు వాళ్లు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని పూర్తి చేసి మీకు అప్పచెబుతాము, మీరు మెయిన్‌టైన్ చేసుకోమని ప్రభుత్వం చెబుతుంది. అది చాలా ఇబ్బంది కరమైన విధానం, అక్కడ రాజకీయాలు ఇన్‌వాల్వు అయి అవతలపార్టీ వాళ్లు వుంటే డబ్బులు మెబలైజ్ చేయడానికి ఎవరు సహకరించడం లేదు. కాబట్టి ఈ విషయంలో ఒక ఎంప్లాయిన అపాయింటు చేసి 16 గంటలు కరెంటు వస్తే రైతుల దగ్గర సంఘాలవల్ల వేరే రకంగా ఉపయోగించి ప్రాజక్టు ల మెయిన్‌టైన్ రైతు సంఘాల ఉపయోగం లేదు.

మ.1.50

ఎందుకంటే రైతుల్లో రాజకీయాలు వచ్చి ఎక్కడా గాని ప్రాజెక్టులు అమలు జరగకుండా, అక్కడ ఉన్న అమౌంట్స్ మొబిలైజేషన్ లేక, మేయిన్‌టెనెన్స్ లేక చాలా చోట్ల డైరక్టు లైన్స్ వేసుకుని పోల్స్ తీసుకుని వెళ్లిపోయే పరిస్థితి ఉంది. కాకపోతే కొన్ని చోట్ల మోటార్లు లేవు, కొన్ని చోట్ల బోర్లు లేవు. వాటి గురించి పట్టించుకునే నాథుడే లేడు అధ్యక్షా. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో కూడా స్పష్టమైన విధానం తీసుకోవలసిన అవసరం ఉంది. రెండవది, మేయిన్‌టెనెన్స్ మొత్తం ఎపిఐడిసికే అప్పజెప్పారు. అసలే వాళ్ల దగ్గర చాలా లిమిటెడ్ స్టాఫ్. కొత్త ప్రాజక్టుల డిజైన్స్ తీసుకొందామంటే వారి దగ్గర స్టాఫ్ లేరంటే, మళ్లీ పాత ప్రాజక్టుల మేయిన్‌టెనెన్స్ కూడా వాళ్లే చూడాలంటే ఎట్లా సాధ్యమవుతుంది అధ్యక్షా? కాబట్టి వాటన్నింటిని as it is గా ఇరిగేషన్ డిపార్టుమెంటే టేకోవర్ చేసుకొని, వాటిని సరైన విధంగా పూర్తి స్థాయిలో అమల్లోకి తెస్తే తప్ప, రైతులకు ఉపయోగం ఉండదు అధ్యక్షా. కాబట్టి మంత్రిగారు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని, వాటన్నంటిని పరిశీలించి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. థాంక్యూ అధ్యక్షా.

CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 AM.

(The House then adjourned at 01.51 PM to meet again at 10.00 AM on Tuesday, the 13th November, 2007).